# అయ్యో రామా..!

దావతులేమో ఐపోయే.. ఎన్నికలు ఆగిపోయే..!

పార్టీల పేరుతో అభ్యర్థులు ఇప్పటికే లక్షలు ఖర్చు..!


ఖర్చు పెట్టిన డబ్బులు అన్ని నీళ్లపాలేనా ....?

పోటీలో నిలబడాలంటే వచ్చే రెండు నెలలు దావతులు ఇవ్వాల్సిందేనా...?

పల్లెల్లో నాయకుల పరస్పర చర్చలు..

16 లో






కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం ॥ అక్టోబర్ 2025 | 16 పేజీలు





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు
# పకడ్బందీగా నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గత రెండు సీజన్ లలో రికార్డు స్థాయి లో ధాన్యం కొనుగోలు జరిగిందని... ఈ సారి కూడాపక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారువానాకాలం( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబందించి..., సివిల్ సప్లై, డి ఆర్డీఓ, మార్కెటింగ్, మార్కుఫెడ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు,గన్ని గోదాం ఇంచార్జి లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రసిడెంట్ లతో శుక్రవారం కలెక్టరెట్ లోని మీటింగ్ హాల్ లో కలెక్టర్ బి. సత్యప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం (ఖరీఫ్) 202526 సంవత్సరానికి సంబందించి జిల్లా లో 3.15 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందని, 7.50 నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు.

- ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలు పై అవగాహనా సదస్సు
- జిల్లాలో మొత్తం 421 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు జరగాలి
- కేంద్రాలలో అన్ని వసతులు పక్కాగా ఉండాలి
- నిర్వాహకులు నిరంతరం అలర్ట్‌గా ఉండాలి
- రిజిస్టర్ల నిర్వహణ పక్కాగా ఉండాలి
- డేటా 48 గంటల్లో 100 శాతం నమోదు చేయాలి..
- గత రెండు సీజన్‌లో రికార్డు స్థాయిలో కొనుగోలు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

2 లో

## ఏసీబీకి చిక్కిన
# పంచాయతీ కార్యదర్శి

**ఇందిరమ్మ ఇల్లు బిల్లు కొరకు లంచం డిమాండ్**

గంగాధర,ప్రభాత వార్త : గంగాధర మండలం మధురా నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిగాల అనిల్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు దొరికిపోయాడు. ఇందిరమ్మ ఇల్లు పథకం కింద బిల్లు చెల్లింపుకు సంబంధించి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో, ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు2లో...






## మెటా ఫండ్ ప్రొ యాప్ కేసులో
# నిందితుల అరెస్ట్

గొలుసు కట్టు వ్యాపారాలతో మోసపోవద్దు..

డమ్మీ గిఫ్ట్ యాప్ లతో ప్రజలు మోసం చేస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

2లో



## హుజురాబాద్ గడ్డపై భిఫాంలు నేనే ఇస్తా..
# మిమ్మల్ని నేనే గెలిపించుకుంటా..

**25ఏళ్ల ఇలాక ఇది.. ఎంపి ఈటల రాజేందర్**

**కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు..**

**రేపు ఏం మోహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు..?**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమానికే ఊపిరి పోసిన హుజురాబాద్ గడ్డ.. ఎప్పుడు ప్రజల పక్షంగానే ఉంటుంది. ఈటలకు రాజకీయ భిక్ష పెట్టింది.. ఈ గడ్డనే. ఈ గడ్డమీద ఉన్న బిజెపి రాజకీయ బిడ్డలకు రేపు భిఫాంలు నేనే ఇస్తా.. ఇళ్ళిళ్లు తిరుగుతా.. అందరిని గెలిపించుకుంటా.. 25ఏళ్ల నా ఇలాక ఇది. అపోహా లు వద్దు.. ఐకమత్యంగా ముందుకు సాగండి అంటూ మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ వాడి వేడిగా మాట్లాడారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, గౌతంరెడ్డిలు పాల్గొనగా, విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలపై అవగాహన లేకుండా ఇదిగో.. అదిగో.. అంటూ కాలయాపన చేసి, 42శాతం రిజర్వేషన్‌లతో ఆరుమాసాలుగా అవగాహన లేకుండా ఒక్కసారిగా ఎన్నికలు ముందుకు తీసుకువచ్చారని ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థలపై అవగాహన కానీ, చిత్తశుద్ధి గానీ లేదన్నారు. 42శాతం బిసిల రిజర్వేషన్‌లకు భారతీయ జనతా పార్టీ మొదటి నుండి సానుకూలంగా స్పందించి, సహకరించిందన్నారు.

2లో

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు
# పకడ్బందీగా నిర్వహించాలి

*ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలు పై అవగాహనా సదస్సు*

*జిల్లాలో మొత్తం 421 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు*

*రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు జరగాలి*

*కేంద్రాలలో అన్ని వసతులు పక్కాగా ఉండాలి*

*నిర్వాహకులు నిరంతరం అలర్ట్‌గా ఉండాలి*

*రిజిస్టర్ల నిర్వహణ పక్కగా ఉండాలి*

*డేటా 48 గంటల్లో 100 శాతం నమోదు చేయాలి ..*

*గత రెండు సీజన్‌లో రికార్డు స్థాయిలో*

*కొనుగోలు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..*



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గత రెండు సీజన్ లలో రికార్డు స్థాయి లో ధాన్యం కొనుగోలు జరిగిందని... ఈ సారి కూడాపక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారువానాకాలం( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబందించి..., సివిల్ సప్లై, డి ఆర్డీఓ, మార్కెటింగ్, మార్కుఫెడ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు,గన్ని గోదాం ఇంచార్జి లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రసిడెంట్ లతో శుక్రవారం కలెక్టరెట్ లోని మీటింగ్ హల్ లో కలెక్టర్ బి. సత్యప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం (ఖరీఫ్) 202526 సంవత్సరానికి సంబందించి జిల్లా లో 3.15 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందని, 7.50 నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ 2389 రూపాయలు కాగా.. బోనస్ గా కింటల్ కి 500 రూపాయలు చెల్లించడం జరుగుతుం దని... అలాగే సాధారణ రకం కి 2369 రూపాయల మద్దతు ధర ఉందన్నారువరి ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ 137, పాక్స్ 283, మెప్మా 1,కేంద్రాలను, మొత్తం 421 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి కేంద్రం లో కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,వేయింగ్ యంత్రాలు,టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు అవ్వాలని రైతులు వెయిటింగ్ చేసే పరిస్థితి ఉండకూ డదన్నారు.ప్రతి కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అన్ని రిజిస్టర్‌లు అప్‌డేట్‌గా ఉండే విధంగా మెయింటైన్ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రదర్శించాలన్నారుఎంత ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసారు, తేమ శాతం ఎంత ఉంది,రైస్ మిల్ కు ఎంత ధాన్యం పంపించారు, ఎంత మంది రైతుల కు పేమెంట్ అయ్యింది...మొదలగు వివరాలన్నీ ప్రతి కేంద్రం లో ఉండాలన్నారు. అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబా టులో ఉండాలన్నారు.హమాలీ కొరత లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహ కులు చర్యలు తీసుకోవాలి. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ముం దుగానే సిద్ధం చేసుకోవాలని,కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మోలిక వసతులను నిర్వాహకులు కల్పించాలన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తేమ శాతం చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.ఏ రోజుకారోజు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి రైతుల ఖాతాలో త్వరగా నగదు జమ అయ్యేల పర్యవేక్షణ జరగాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగు జాగ్రత్త లు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిఆర్డీవో రఘువరన్, డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డిఎంవో సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన
# పంచాయతీ కార్యదర్శి

ఇందిరమ్మ ఇల్లు బిల్లు కొరకు లంచం డిమాండ్



గంగాధర,ప్రభాత వార్త : గంగాధర మండలం మధురా నగర్ గ్రామ పంచాయతీ కార్య దర్శి మునిగాల అనిల్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు దొరికిపోయాడు. ఇందిరమ్మ ఇల్లు పథకం కింద బిల్లు చెల్లింపు కు సంబంధించి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు తో, ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..... మధురా నగర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు విడుదల చేయాలంటే రూ.10,000 ఇవ్వాలంటూ కార్యదర్శి అనిల్ వత్తిడి చేశాడు. ఈ విషయాన్ని బాధితుడు ఏసీబీకి తెలియజేయడంతో, కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలో అధికారులు శుక్రవారం వారం రోజున మధురానగర్‌కు వచ్చి లంచం తీసుకునే సమయంలో అనిల్‌ను పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కార్యదర్శి వద్ద నుంచి లంచం మొత్తం, సంబంధిత పత్రాలు, ప్రభుత్వ రికార్డులు స్వాధీ నం చేసుకున్నారు. అనిల్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిం చినట్లు డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, దీపావళి పర్వదినం నేపథ్యంలో టపాసుల దుకాణాల అనుమతులు, ఇతర ప్రభుత్వ అనుమతుల సందర్భంలో ఎవరైనా అధికారులు లంచం డిమాం డ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాలని. అవినీతిపై జీరో టోలరెన్స్ విధానం లో భాగంగా ప్రతి పౌరుడు తమ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## హుజురాబాద్ గడ్డపై బిజెపి భిఫాంలు నేనే ఇస్తా.. మిమ్మల్ని నేనే గెలిపించుకుంటా..

### 25ఏళ్ల ఇలాక ఇది.. ఎంపి ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి

అలాంటిది బిసి కులగణన జరిగిన తర్వాత ప్రభుత్వం ఎందుకు గోప్యంగా ఉంచవల్సి వచ్చింది. కులగణన వివరాలు వెల్లడించకుండ ఎందుకు గోప్యంగా ఉందవల్సి వచ్చిందో..? తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమాదానం చెప్పాలని ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. ఆదారబాదరగా ఎన్నికల నగరా మోగించి, ప్రజలను అయోమయానికి గురిచేసారని న్యాయస్థానంలో న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేకుండా పోయిందని, ఆ కారణంగానే ఎన్నికల ప్రక్రియను న్యాయస్థానం నిలిపివేసిందని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మోహం పెట్టుకుని రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ అవగాహన లేని తీరుతెన్నులపై ఈటల రాజేందర్ అనే హుజురాబాద్ బిడ్డ నియోజకవర్గంలో ఎవరు తొందరపడకండి.. స్థానిక సంస్థల ఎన్నికల పేరున వృదా ఖర్చులు పెట్టుకోకండి.. ఎన్నికలు ఇప్పుడే జరగవు. ప్రభుత్వ విధానాలు మసిపూసి మారడుకాయ చేసినట్లు ఉన్నదని చెప్పిన విషయాన్ని ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో గుర్తుచేసారు. గత 25 సంవత్సరాలుగా హుజురాబా ద్‌లో ప్రజల వెంట ఉన్నానని, తాను కొత్తగా రాలేదని, నాకు రాజకీయ భిక్ష పెట్టిన ప్రజలకు వెన్నంటి నమ్మకంగా వారధులుగా, సారధులుగా పనిచేస్తున్న బిజెపి పార్టీ ద్వితీయ శ్రేణి సమర్థవంతమైన నేతలకు నేనే భిఫాంలు ఇస్తానని ఈటల రాజేందర్ పున:రుద్ఘటించారు. హుజురాబాద్ గడ్డమీద నాకు సముద్రమంత బలగం ఉందని, తాను బిజెపిలోకి వచ్చిన తర్వాత మొదటి సారిగా ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయని, ఇప్పుడు ఉన్నవారంత నా వెంట ఉన్నావారేనని ఆయన స్పష్టం చేసారు.

#### ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ హైడ్రామా..?

రాష్ట్ర ప్రభుత్వం గత 10రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, జెడ్పి చైర్మన్లు కావాలనుకున్న రాజకీయ పార్టీల నేతలు ప్రభుత్వ అనాలోచిత చర్యలకు తీవ ఆందోళనలకు గురైనారని ఈటల ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రజలను ఎన్నికల విషయంలో నిరాశ, నిస్పృహాలకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఈటలడిమాండ్ చేసారు. 42శాతం బిసిల రిజర్వేషన్‌ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గందరగోళం సృష్టించారని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. బిసి రిజర్వేషన్‌లపై బిజెపి పార్టీకి మొదటి నుండి సపోర్టు చేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నీతి, చిత్తశుద్ది లేకపోవడం వల్లనే ఈ ఎన్నికల విషయంలో ప్రభుత్వం అబాసుపాలైం దన్నారు. రిజర్వేషన్‌ల అంశం అనేది ఒక్క రాష్ట్రానికి సంబందించిన విషయం కాదని, ఇది రాజ్యాంగ సవరణ అంశమని, ఇది కేంద్రానికి సంబంధించిందని, రాజ్యాంగ బద్దంగా పరిశీలించవల్సిన అవసరమని ఈటల స్పష్టం చేసారు.

#### హైడ్రామాలు.. అసత్య ఆరోపణలు..

కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మొదటి నుండి అన్ని హైడ్రామాలు, అసత్య ఆరోపణలు తప్ప మరేమి కాదన్నారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేసినప్పుడే వీళ్ల అసలు రంగు తేలిపోయిందని ఈటల ఎద్దేవ చేసారు. బిసి సంఘాలు నాయకులు ఈ విషయంపై ఆలోచన చేయాలని ఈటల రాజేందర్ అన్ని రాజకీయ పార్టీల బిసి నాయకులకు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేసారు. భారతీయ జనతా పార్టీ ఏనాడు బిసి రిజర్వేషన్‌లను వ్యతిరేకించలేదని, పార్టీపై చేస్తున్న ఆరోపణలు సిగ్గుచేటన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్‌లు సాధించలేరని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇది ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసారని ఈటల ఆరోపించారు. గతంలో ప్రజాసంక్షేమ పథకాలలో భాగంగా పనులు చేసిన ప్రజాప్రతనిధులకు రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉన్న పిల్లలకు ప్రభుత్వం తక్షణమే బిల్లులు చెల్లించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వానికి తెలిసి ఎందుకు ప్రజలను మోసం చేసారని ఈటల రాజేందర్ తీవ్రంగా ప్రశ్నించారు.

#### బిజెపి బిసిలకు అండగా ఉంటుంది..

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బిసిలకు అండగా ఉంటుందని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అబద్దాల పునాదులపై అడుగులు వేస్తున్నదని, అదంత గోల్‌మాల్ అని ఈటల రాజేందర్ అభివర్ణించారు. హైద్రాబాద్‌లో పేదల గుడిసెలు కూలగొట్టింది.. ప్రజల బ్రతుకులు సర్వనాశనం చేసింది.. కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎప్పటికైన ప్రజలకు అండగా, తోడుగా ఉండేది భారతీయ జనతా పార్టీయేనని ఈటల అన్నారు. రాజకీయ పదువులకంటే ప్రజలే ముఖ్యమని, కేసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజల కోసం పోరాటం చేసానని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని బిజెపి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఎవరు అపోహాలకు గురికావద్దని బిజెపి భిఫాంలను నేనే ఇస్తానని, హుజురాబాద్ ఇలాకలో 25 ఏళ్ల లీడర్‌ను నేనే అని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. భిఫాంలు ఇస్తా.. నియోజకవర్గంలో అందరిని గెలిపించుకుంటా.. ఇదే నా శపథం అంటూ ఈటల రాజేందర్ ప్రకటించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఖాలీ ప్రసాద్, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, ఎర్రంరాజు సురేందర్ రాజు, బండి కళాదర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి, సంజీవ్, మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, మండల సాయిబాబా, పంజాల లక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, జీడి మల్లేష్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### మెటా ఫండ్ ప్రొ యాప్ కేసులో
# నిందితుల అరెస్ట్

*గొలుసు కట్టు వ్యాపారాలతో మోసపోవద్దు*

*డమ్మీ గిఫ్ట్ యాప్ లతో ప్రజలు మోసం చేస్తే కఠిన చర్యలు*

*జిల్లా ఎస్పీ అశోక్ కుమార్*

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గొలుసు కట్టు వ్యాపారాలలో పాల్గొని మోసపోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యా లయ సమావేశం మందిరంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూమెటా ఫండ్ ప్రో అనే యాప్ ను క్రేయేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసి ఈ డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాభాలు వస్తాయని ఏ వన్ కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన ఏ టూ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏ త్రీ వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మ డిగా కొడిమ్యాలకు చెందిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండా మోసం చేసి మెటా ఫండ్ ప్రో యాప్‌ని క్లోజ్ చేయడంతో, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితు లు నష్టపోయారు ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురా లు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో 318(4), 316(2), ఆర్/డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ ,సెక్షన్ 5 ఆఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ 1999 సెక్షన్ 3 ,4 ఆఫ్ ది ప్రైజ్ చిట్స్ !! మనీ సర్క్యులేషన్ స్కీం యాక్ట్ 1978 కేసు నమోదు చేసి ఏ టూ తిరుపతిరెడ్డి ఏ త్రీ రాజులను 2025 సెప్టెంబర్ 08 బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ఏ వన్ రాకేష్ కుమార్ ను శుక్రవారం రోజున అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఏ వన్ రాకేష్ కుమార్ వద్ద నుండి టోషిబా లాప్టాప్ లక్ష రూపాయల నగదు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్ ఏటీఎం కార్డ్ క్రెడిట్ కార్డులు సీజ్ చేశారు ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాభాలను అందిస్తామని విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు ఈ సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యాల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

# రెడ్డి రాజకీయ నాయకులకు బిసిలను ఓట్లు అడిగే హక్కు లేదు

### తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎన్నికలలో పోటీ చేసే రెడ్డి రాజకీయ నాయకులకు బిసిలను ఓట్లు అడిగే హక్కు లేదని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుపై స్టే వచ్చేలా రెడ్డి సంఘం నాయకులు బిసిలకు వ్యతిరేకంగా కోర్టు కేసులు వేశారన్నారు. హైకోర్టులో కేసుల వేసిన రెడ్డి నాయకులకు డబ్బులు పంపింది, ఈ కేసుల వెనుక ఉన్నది రెడ్డి రాజకీయ నాయకులేనన్నారు. అందుకే రెడ్డి కులం నాయకులు కనీసం బిసిల తరపున సానుభూతిని ప్రకటించలేదని విమర్శించారు. బిసిలందరూ కలిసి రెడ్లకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. బిసి ద్రోహుల పేర్లు త్వరలోనే




బహిరంగగా ప్రకటించి వారిని సామాజికంగా బహిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు సింగారపు రవికుమార్ యాదవ్, ఓదెల మండల అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించిన జడ్జి గణేష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఓదెల ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి డి. గణేష్ మాట్లాడుతూ చట్టపరంగా మహిళలకు సైతం సమాన హక్కులు ఉన్నాయని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అదేవిధంగా మహిళల హక్కులపై అవగాహన కల్పించారు రాజ్యాంగం ద్వారా ప్రతి



పౌరుడికి అన్ని విధాల హక్కులు లభించాయని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులను చిన్నారులు మొదలుకొని ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని అన్నారు న్యాయ స్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని అన్నారు అనంతరం విద్యార్థులకు రివార్డులు అందజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సర్వోత్తమ్ రెడ్డి, సారయ్య, లక్ష్మణ్,ఎస్ఐ దికొండ రమేష్ పాల్గొన్నారు

# జైల్లో ఉన్న భర్త... ఇంట్లో భార్య ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్వారి బేగం (37) అనే మహిళ తన భర్త అబ్దుల్ రషీద్ గత కొద్దిరోజులుగా జైల్లో ఉంటున్నాడని ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉండేదని, దీంతో ఆమె గురువారం రాత్రి తన ఇంటి నందు సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకుందని శుక్రవారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, అయితే ఆమె ఆత్మహత్యకు పాల్పడిన వెంటనే ఆమె కొడుకు మహమ్మద్ అఖిల్ వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడ వైద్యులు రాత్రి 9 గంటలకు చనిపోయినట్లు నిర్ధారించారని ఎస్ఐ వివరించారు, కొంతకాలంగా తన భర్త జైల్లో ఉన్నాడన్న బాధతో పాటు ఆర్థిక సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది మృతి చెందిందని మృతురాలి కుమారుడు అబ్దుల్ అఖిల్ ఫిర్యాదు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# ప్రజలు తపాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరిం టెండెంట్ బి.నంద కోరారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లలో అందించే అన్ని రకాల సేవ లను బ్రాంచ్ ఆఫీసులో సైతం అందిస్తున్నట్లు తెలిపారు. స్పీడ్ పోస్ట్, పార్సెల్, సేవింగ్ బ్యాంక్, భీమాకు సంబంధించిన సేవల కోసం తమ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు

### -ఏడుగురు వ్యక్తులకు గాయాలు -ఇద్దరి పరిస్థితి విషమం

మెట్ పల్లి,ప్రభాతవార్త:






మండలంలోని మారుతి నగర్ శివారులో గురువారం అర్ధరాత్రి షిఫ్ట్ డిజైర్ కారు చెట్టును ఢీకొన్న ఘటనలో కోరుట్ల పట్టణానికి చెందిన ఏడుగురు వ్యక్తులకు గాయలవగా..ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.సంఘటన స్థలంలో ఉన్న వారు,బాధితుల బంధువులు అందించిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణానికి చెందిన ఏడుగురు యువకులు టీఎస్ 05 ఈజే 4214 నెంబర్ గల షిఫ్ట్ డిజైర్ వాహనంలో కోరుట్ల పట్టణం నుండి మెటుపల్లి శివారు మారుతి నగర్ ప్రాంతంలోని హోటల్లో చాయ్ తాగడానికి వెళ్లగా..వీరు ప్రయాణిస్తున్న వాహనం చెట్టును ఢీకొనడంతో,అందులో ఉన్న ఏడుగురు మందికి గాయాలవగా.. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.గాయపడిన వారిని మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి,మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల,కరీంనగర్ లో వివిధ ఆసుపత్రిలకు తరలించారు.ఇందులో మోలానా ఆమెర్,ఆవేస్ అనే యువకుల కు తీవ్రమైన గాయాలయ్యాయని తెలిసింది వారిని మెరుగైన చికిత్స కు నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం.

# నేరాలు-దారుణాలు

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

### నిందితునికి 8 సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామానికి చెందిన గుంబే భాను నిజామాబాద్ జిల్లా,రెంజెర్ల మండలం వీరన్నగుట్ట గ్రామ ను కి చెందిన పావని అలియాస్ గంగామణితో వివాహం జరుగగా కొంత కాలం తరువాత భాను 20,000 రూపాయల అదనపు కట్నం కోసం పావని ని శారీరకంగా మానసికంగా వేధించడంతో కుల పెద్దలు సమక్షం లో పంచాయితీ జరిపిన భాను ప్రవర్తనలో మార్పు రాకపోగా పావని ని మరింత వేధించడం మొదలుపెట్టాడు వేధింపులు ఎక్కువ అవడంతో భరించలేక,పావని అలియాస్ గంగామణి తన జీవితం పై నిరాశచెంది 2019 మే 3 న లక్ష్మీపూర్ తన అత్తమామ ఇంట్లో పురుగుమందు తాగడంతో ఆసుపత్రికి తరలించే మార్గమధ్యలో మృతి చెందింది మృతురాలి తండ్రి ర్యాపని చెన్నయ్య ఫిర్యాదుతో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి న్నిదితుడు గుంబే భాను 30 సంవత్సరాలు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 8 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్టిక్ సెషన్స్ జడ్జ్ జగిత్యాల రత్న పద్మావతి శుక్రవారం రోజున తీర్పునిచ్చారు ఇట్టి కేస్ లో నిందితుకి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం,అప్పటి ఇన్వెస్టిగేషన్ డీఎస్పీలు ఎం.వెంకటరమణ, పి.వెంకటరమణ ,అప్పటి ఎస్.ఐ సతీష్ సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బట్టు సురేష్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బట్టు సురేష్ (40)తండ్రి అయిన బట్టు సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కొడుకు!! 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగినదని,అదే క్రమంలో రెండు సంవత్సరాల తర్వాత విడాకులు అయి తన వద్దనే ఉంటున్నాడని తెలిపాడు.అయితే తన భూమి విషయంలో తన అన్న కొడుకు అయిన బట్టు లక్ష్మణ్ మధ్య 6 సంవత్సరాల నుండి గొడవలు ఉన్నాయని ఈవిషయంలో తన కొడుకును మానసికంగా వేధించడం వలన మానసిక స్థితి బాగోలేక శుక్రవారం ఉదయం 07:30 గం,, లకు తమ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు.ఇట్టి కేసును జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నిర్వాణ రెస్టారెంట్ సిబ్బంది పై దాడి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని నిర్వాణ రెస్టారెంట్ సిబ్బంది పై గురువారం రాత్రి కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. రెస్టారెంట్ నిర్వాహకుల కథనం ప్రకారం... గురువారం రాత్రి రెస్టారెంట్లు మూసివేసే సమయంలో ముగ్గురు వ్యక్తులు భోజనానికి వచ్చారని, వారికి భోజనం చేసిన పిదప బయటకు వెళ్లకపోవడంతో సిబ్బంది వారి ని హోటల్ మూసివేస్తాము బయటకు వెళ్ళండి అని కోరడంతో ఆగ్రహం చెందిన వారు తమ అనుచరులకు ఫోన్ చేసి వారితో కలిసి హోటల్ సిబ్బంది పై దాడి చేశారని అన్నారు. ఈ దాడిలో ముగ్గురికి గాయాలు కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట రాయళ్ల అరెస్ట్


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని నాగుల పేట గ్రామ శివారులోని బర్ల కొట్టం వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జగిత్యాల సిసిఎస్, కోరుట్ల పోలీసు వారు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 4వేల 460 నగదు,ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు

## ఉప్పల్‌లో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కమలాపూర్ ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం భయంకరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్లమ్మ గుడి నుంచి ఇంటికి వెళ్తున్న గుడెల్లి అంజి అనే వ్యక్తి పల్సర్ 220 మోటార్ సైకిల్పై వెళ్తుండగా,



ఎల్లమ్మ గుడి ఆర్చ్ సర్కిల్ వద్ద సిమెంట్ బస్తాలతో దేశరాజుపల్లి వైపు వెళ్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అంజిని గ్రామస్థులు 108 అంబులెన్స్లో ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అనిసి హరికృష్ణ తెలిపారు.

# టీవీవీపీ వైద్య ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్తు కు సంబంధించిన ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఉద్యోగులు విధులు ముగిసిన అనంతరం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది మాట్లాడుతూ సకాలంలో జీతాలు రాక తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. బ్యాంకులలో లోన్లు తీసుకొన్న, హౌసింగ్ లోన్ తీసుకున్న ఉద్యోగులు, ఆడపిల్లల పెళ్లిళ్లకు తీసుకున్న లోన్లతో సరైన సమయంలో అప్పు కట్టలేక బ్యాంకు మేనేజర్ల ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఇబ్బంది పడుతున్నామన్నారు. బ్యాంకులలో ఇచ్చిచెక్కులు బోన్స్ అవుతున్నాయన్నారు. వివిధ రకాల రోగాల పాలై చికిత్స తీసుకున్న ఉద్యోగులకు సరైన జీతం రాక అపోసోపులు తీసుకోవాల్సి వస్తుందని, తీసుకున్న అప్పు సరైన సమయంలో తీర్చలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ విభాగంలో డాక్టర్స్ మొదలుకొని అన్నీ క్యాడర్ ల వైద్య సిబ్బందికి, మినిస్టీరియల్ సిబ్బందికి నేటికీ వేతనాలు అందలేదని, ప్రతీ నెలా 10 నుండి 15 తేదీ వరకు వేతనాలు అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాల విషయంలో జాప్యం జరగకుండా తగు చర్యలు తీసుకొని, ఉద్యోగులకు సరైన సమయం లో జీతాలు అందజేయాలన్నారు. అలాగే 010 ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూప రిండెంట్ డాక్టర్ సునీత రాణి, జూనియర్ అసిస్టెంట్లు రాజశేఖర్, నాచ్చయ్య, వైద్య సిబ్బంది సరళ, ప్రమీల, కవిత, శ్రీధర్, చారి, సురేందర్ ,చిరంజీవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడిపై ఫిర్యాదు

మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పై బింగి వెంకటేష్ ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా వేదికల్లో అనుచిత, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ అవమానించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.గురువారం బీజేపీ నాయకుడు బింగి వెంకటేష్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు పోస్ట్ చేశారు. తమ నాయకుడిని అవమానించిన బింగి వెంకటేష్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇటువంటి చర్యలు నాయకుల వ్యక్తిత్వాన్ని కించపరచడమే కాకుండా, రాజకీయ వాతావరణాన్ని కూడా దెబ్బతీస్తాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పోలీసులు ఈ ఫిర్యాదును స్వీకరించి, సోషల్ మీడియా పోస్టులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించడం దారుణం

తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, గవర్నర్‌కు బిల్లు పంపి జీవో నెంబర్ 9ను జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేస్తుందని అన్ని వర్గాలూ ప్రశంసిస్తున్న వేళ, రెడ్డి జాగృతి సంఘం కోర్టును ఆశ్రయించడం తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్లే భావించా లని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఏ బీసీ నాయకుడైనా, ఏ సంఘమైనా కోర్టుకు వెళ్లలేదని, 8!! లేని వర్గాలకు 10!! రిజర్వేషన్ ఇచ్చినా బీసీలు నిశ్శబ్దంగా ఉన్నారన్నారు. ఇప్పుడు 52!! పైగా ఉన్న బీసీలకు 42!! రిజర్వేషన్లు



ఇవ్వగా, కక్షతో రెడ్డి జాగృతి కోర్టుకు వెళ్లడం దుర్మార్గం." అని విమర్శించారు. బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవు తున్నాయని తెలిపారు. "మండల కమిషన్ రిజర్వేషన్ల కోసం గతంలో ఏకతాటిపైకి వచ్చినట్లే, ఇప్పుడు కూడా అన్ని బీసీలు ఒక్కటై రిజర్వేషన్ హక్కుల కోసం మళ్లీ బరిలోకి దిగాలని, 52!! ఉన్న బీసీలు ఐక్యమైతే, 10!! లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికల్లోనూ గెలవలేరని అన్నారు. బీసీలు ఒట్లతో గెలిచిన అగ్రవర్ణ నాయకులు ఇప్పుడు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం గమనించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# నవ చైతన్య,ఆదర్శ బాలల కోసం పోషణ్ మాసం గృహ సందర్శన

భీమారం, ప్రభాతవార్త :

పోషణ్ అభియాన్ (జాతీయ పోషణ్ మిషన్)లో భాగంగా, పోషణ మాసం కార్యక్రమాలలో భాగంగా, జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని భీమారం సెక్టార్లో శుక్రవారం గృహ సందర్శన అవగాహన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ మమత నవ చైతన్య (03 సంవత్సరాలు), ఆదర్శ బాల్యం (36 సంవత్సరాలు) లక్ష్యంగా కుటుంబ సభ్యులకు కీలకమైన విషయాలపై అవగాహన కల్పించారు. మన్నెగూడెం (భీమారం సెక్టార్)గ్రామంలో ఉన్న పిల్లల గృహాలను అధికారులు సందర్శించారు. 03 సంవత్సరాల పిల్లల గృహ సందర్శనలో, బాల్యదశలో మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, కాబట్టి కుటుంబ సభ్యులు పిల్లలతో తరచుగా సంభాషించడం చాలా ముఖ్యమని సీడీపీఓ మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుజాత, సూపర్వైజర్స్ షైనీ మాధ్యూ, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్స్ కవిత, రమ, సుజాత, వినోద, సుమలత, పద్మ, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో గల రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంతో పాత రహదారి వల్ల కలుగుతున్న ఇబ్బంది ని స్థానిక నాయకులు పలుమార్లు జువ్వాడి నర్సింగరావు కి విన్నవించారు. స్పందించిన నర్సింగ రావు సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్ కోరారు. శుక్రవారం నాడు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నాయకులు కలిసి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక, నాయకులు రాకేష్ రెడ్డి, నారాయణ, రాజేందర్, గంగారాములు, రమేష్ రాజం, ఆనంద్, తుక్కయ్య, అంజయ్య, రవి, సురేష్, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



35 నుంచి 40 ఏళ్ల పాటు ప్రభుత్వానికి సేవలో పని చేసి ఉద్యోగ విరమణ పొంది చివరి అంకం లో ఉన్న పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణములో డివిజన్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బా శివానందం అధ్యక్షతన జరిగిన డివిజన్ స్థాయి సమావేశం లో ముఖ్యఅతిథి గా హాజరై హరి అశోక్ కుమార్ మాట్లాడారు. తమ వినతి పైన రాష్ట్ర టీ జీ ఈ జేఏ సీ చైర్మన్ మారం జగదీశ్వర్ జిల్లా కు చెందిన 26 మంది పెన్షనర్లకు మెడికల్ బిల్లులు, తదితర బెనిఫిట్స్ మంజూరు చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల పెన్షనర్ల అధ్యక్షులు పబ్బా శివ నందం, కార్యదర్శి జి. రాజ్ మోహన్, కోశాధికారి ఎన్. లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, చిలుక గంగారామ్, రాజయ్య, ప్రకాష్ రావు, చంద్రమౌళి, సాబితలి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర, జిల్లా వికలాంగుల కుటుంబాల అభ్యున్నతి కోసం నిర్విరామంగా పోరాడుతున్న రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలను పట్టణంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ సభ్యులు, తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం( టి డి జి ఏ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్, మాదాస్ ప్రవీణ్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, మనోజ్ ,రవి నాయక్, నల్ల సత్యనారాయణ, నసీం, ఎం.డి ఫిరోజ్ భాయ్, ఇంతియాజ్, రాజేష్, రాజేశ్వర్, ఎర్రం నరసయ్య,నిఖిల్, సాయి వికలాంగుల నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయళ్ల అరెస్ట్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని నాగుల పేట గ్రామ శివారులోని బర్ల కొట్టం వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జగిత్యాల సిసిఎస్, కోరుట్ల పోలీసు వారు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 4వేల 460 నగదు,ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడం బాధాకరం

తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

. నల్ల బ్యాడ్జీలతో నిరసన

కరీంనగర్: ప్రభాతవార్త:



స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని జారీ చేసిన జీవో 9ని అడ్డుకోవడంపై తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుని సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు కోర్టు చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజకీయంగా 42శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గం నాయకుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు.ఆరు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం రాజకీయంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఎంతమంది ఉన్నారో ఒకసారి ఆలోచన చేయాలన్నారు.అలాగే ఈ డబ్ల్యూ ఎస్ 2019లో అమలుపరిచినప్పుడు కేంద్ర క్యాబినెట్ లో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని బీసీ నాయకులం ఎవరైనా అడ్డుకున్నారా...ఇప్పుడు బీసీలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అనిప్రశ్నించారు.బీసీలు విద్య పరంగా,రాజకీయపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లాలో కేంద్ర మంత్రి కూడా బీసీ బిడ్డ కాబట్టి 42శాతం బీసీ రిజర్వేషన్ గురించి కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని మీరు స్పందించాలని కరీంనగర్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి తరపున కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,ఏఎంసి చొప్పదండి మాజీ చైర్మన్ పురం రాజేశం ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు, ఏఎంసి గోపాలరావుపేట మాజీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గట్టు శ్రీధర్ ముదిరాజ్ అధికార ప్రతినిధి మోటం సంపత్ ముదిరాజ్ అధికార ప్రతినిధి పిల్లి రవీందర్ ముదిరాజ్, జిల్లా నాయకులు పరశురాముల ముదిరాజ్, హౌసింగ్ బోర్డు అధ్యక్షులు నిమ్మల కిషన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్త డ్రైవింగ్

మంటల్లో కాలిపోయిన కారు

ముగ్గురు యువకులకు తప్పిన ప్రమాదం

డ్రంక్ అండ్ డ్రైవింగే ప్రమాదానికి కారణం?

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం లోని సుందరగిరి కొండాపూర్ గ్రామాల మధ్యగల పెసరిపల్లె పిల్లిగుండ్ల వద్ద గల ప్రమాదకర క్రాసింగ్ లో ఒక కారు చూస్తుండగానే మంటల్లో కాలిపోయిన ఘటన శుక్రవారం రోజున సాయంత్రం సమయంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ నుండి ముగ్గురు యువకులు కియా కారు నడుపుకుంటూ కొండగట్టుకు వెళ్తున్న క్రమంలో కొండాపూర్ దాటిన తరువాత పెసరిపల్లె పిల్లిగుండ్ల సమీపంలో క్రాసింగ్ వద్ద రాష్ డ్రైవింగ్ తో పక్కనే ఉన్న భూమి హద్దు కనీలను కారుతో ఢీకొట్టారు. వెంటనే మంటలు లేవడం తో ఘటన స్థలం నుండి యువకులు పారిపోయే క్రమంలో ప్రమాద సమాచారం అందుకున్న చిగురుమామిడి పోలీసులు సదరు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని వివరాలు సేకరిస్తున్నట్లు ఏ ఎస్సై వి తిరుపతి తెలిపారు. ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించి మంటల్ని ఆర్పించినట్లు ఏ ఎస్సై తెలిపారు. ప్రమాదానికి డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

# వ్యక్తిగత ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని ఫేక్ ఐడి సృష్టించి బెదిరించిన యువకుడు అరెస్ట్

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త:



వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని యువతి ని బెదిరించిన యువకుడి ని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. చందుర్తి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చందుర్తి మండలంలో ఓ గ్రామానికి చెందిన యువతిని ఇదే మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర వేణు అనే యువకుడు ఆమె వ్యక్తిగత ఫోటోలను ఇదే గ్రామానికి చెందిన పోలె ప్రశాంత్ వద్ద నుంచి తీసుకున్నాడు. సలేంద్ర వేణు అనే వ్యక్తి సదరు యువతి పేరిట ఫేక్ ఐడి క్రియేట్ చేసి యువతికి మెసేజ్ ల ద్వారా నాకు రూ,5 లక్షలు ఇవ్వాలని, లేకుంటే నీకు సంబంధించిన వ్యక్తిగత ఫోటోలను ఇంస్టాగ్రామ్ లో అప్లోడ్ చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో యువతి షీ టీం, చందుర్తి పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చాకచక్యంగా నిందితుడిగా భావిస్తున్న వేణు ను మధ్యాహ్నం పట్టుకున్నారు. ఆ యువతిని బెదిరించిన యువకుడి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.. కాగా సీఐ మాట్లాడుతూ యువతులు తమ వ్యక్తిగత ఫోటోలు ఎవరికి ఇవ్వవద్దని, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాధ్యమైనంతవరకు యువత సెల్ ఫోన్లకు దూరంగా ఉంటే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై జిల్లెల రమేష్ ఉన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నిజామాబాద్ (గ్రామీణ) శాసనసభ్యుడు భూపతి రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతురాలు నరసమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నిజామాబాద్‌లో జరిగిన భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ ్మ నరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి ధనసరి అనసూయ సీతక్క , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , మహమ్మద్ అలీ షబ్బీర్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర కంటే జరిమానాలెక్కువ

ఒకే వాహనంపై **277** చలానాలు జరిమానా..

**89**వేయి పై మాటేసీజ్ చేసిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల వలలో 277 పెండింగ్ చలాన్ల మోటార్ సైకిల్; మొత్తం జరిమానా బకాయి 79,845 రూపాయలు. ఐదు సంవత్స రాలకు పైగా 277 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు పేరుకుపోయిన ఒక మోటార్ సైకిల్‌ను ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనంపై మొత్తం రూ. 79,845 / జరిమానా బకాయి ఉన్నట్లు గుర్తించి, వెంటనే దానిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సంఘటన కరీంనగర్ పట్టణంలోని సిక్కు వాడి ప్రాంతంలో శుక్రవారం చోటుచేసుకుంది. సాధారణ ట్రాఫిక్ నియంత్రణ , పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్ పి. రమేష్, కానిస్టేబుల్ జి. శ్రీనివాస్ రావు బృందం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో హీరో యునికార్న్ మోటార్ సైకిల్ టి ఎస్02 ఇ ఎక్స్1395 ను ఆపి తనిఖీ చేయగా భారీ సంఖ్యలో ఉల్లంఘనలు నమోదైనట్లు వెల్లడైంది.ఈ చలాన్లు జూన్ 8, 2019, నుండి డిసెంబర్ 25, 2024 మధ్య కరీంనగర్ పరిసర ప్రాంతాలలో నమోదయ్యాయి. వాహనం నడుపుతున్న వ్యక్తిని కరీంనగర్‌లోని గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ ఖయ్యూమ్ మెడికల్ ప్రాక్టీషనర్ గా గుర్తించారు.పెండింగ్‌లో ఉన్న మొత్తం 277 చలాన్లలో కరీంనగర్ ట్రాఫిక్ పి.ఎస్. (264) పరిధిలో నమోదయ్యాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలి

చందుర్తి అక్టోబరు10: ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని చందుర్తి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో రైతులు పండించిన ధాన్యం ఆరబెట్టుకొనడానికి స్థలం కేటాయించడంతో పాటు (ఐకెపి) సింగిల్ విండో ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ భూపతికి మండల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం శివారులో దాదాపు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అట్టి భూమి నుండి 20 ఎకరాల స్థలం ధాన్యం కొనుగోలు కేంద్రం కు కేటాయించాలన్నారు. ఇప్పటికే పలుమార్లు స్థలం కేటాయించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ధాన్యం ఆరబెట్టడానికి స్థలం లేక రోడ్డపై ఆరబోస్తే, ధాన్యం రాసులను వాహనదారులు రాత్రి వేళలో ఢీకొని ముగ్గురు రైతులు మృతి చెందగా, పలువురు గాయాలపాలయ్యాలన్నారు. అనంతరం తహశీల్దార్ స్పందించి స్థల పరిశీలన చేసి కేటాయిస్తామని పేర్కొన్నారు. చందుర్తిలో ఐకెపి, సింగిల్ విండో ఆధ్వర్యంలో వేర్వేరుగా రెండు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం నాయకులు భూంపల్లి రామారావు, నల్మాసు రవిందరరెడ్డి,బత్తుల శ్రీనివాస్, లక్కర్సు రాజేశం, మర్రి లక్ష ్మయ్య, రాములు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నక్ష ప్రకారం 50 ఫీట్ల రహదారి నిర్మించాలి

నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 50 ఫీట్ల రహదారి ని నక్ష ప్రకారం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు, బచ్చలకూరి ప్రకాష్ ఇంటి దగ్గర నుండి శిశు మందిర్ వరకు నక్ష ప్రకారం 50 ఫీట్ల రహదారి ఉండగా కొలతలను తారుమారు చేస్తూ తక్కువ గా నిర్మాణ పనులు చేపట్టారని అధికారులు స్పందించి 50 ఫీట్ల రహదారిని 50 ఫీట్లు ఉండే

# యువత డ్రగ్స్ వినియోగించవద్దు

టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**యువత డ్రగ్స్ వినియోగించవద్దని టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ కేంద్రంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా జగిత్యాల ఎస్డిపిఓ డి. రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ నార్కోటిక్ డాగ్ , బిడి టీమ్ సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణం లో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంగణం చుట్టుపక్కల ప్రదేశాల్లో ముమ్మర తనిఖీలు చేశారు ఇందులో భాగంగా టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ బారినపడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని డ్రగ్స్ జోలికి ఎవరు పోవద్దు అని అదేవిధంగా డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం దృష్టి పెడుతు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేసే వారిని పట్టుకొని కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలకై రైతు ధర్నా

మెట్ పల్లి,ప్రభాతవార్త:



జిల్లాలో ప్రభుత్వ మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని,మొక్కజొన్న కు మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ ..జిల్లా రైతు ఐక్య వేదిక పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుండి పాతబస్టాండ్ వరకు రైతులు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ..రైతులు పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చి,మద్దతు ధర క్వింటల్ కి రూ. 2420 కానీ,బహిరంగ మార్కెట్ లో 18001900 కు కూడా కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందని, మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు.అలాగే రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కొనుగోళ్లు ప్రారంభించాలని కోరారు.రైతు వన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..గత రబీ సీజన్ కి సంబంధించిన సన్నధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చెయ్యాలని కోరారు.రైతు నాయకులు మారు మురళీ ధర్ రెడ్డి మాట్లాడుతూ..అకాల,అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు సంబందించిన నష్టపరిహారం విడుదల చెయ్యాలని కోరారు.అనంతరం రైతు ఐక్య వేదిక తరుపున ఆర్డీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేయగా..రైతుల డిమాండ్స్ ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆర్డీవో తెలపడంతో.. రైతులు ధర్నాను విరమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి తిరుపతి రెడ్డి,చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి,వేముల కర్ణాకర్ రెడ్డి,బందెల మల్లన్న,బద్దం మహేందర్ రెడ్డి,గడ్డం రాజి రెడ్డి, ఏలేటి చిన్నారెడ్డి,తోట శ్రీనివాస్, పిడుగు అంజయ్య,జావిడి దయాకర్ రెడ్డి,దివాకర్ రెడ్డి, నర్సా రెడ్డి,జెడి సుమన్,కుంట సాయిరెడ్డి,ఇప్ప రాజేందర్,కళ్లెం మహిపాల్,ఏనుగు గంగారెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మద్దతు పలికిన ప్రజాసేన పార్టీ

### -నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



తీన్మార్ మల్లన్నకు మద్దతు పలుకుతూ ప్రజాసేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమాండ్లు పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద శుక్రవారం ప్రజాసేన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలుపుతూ జాతీయ రహదారిపై నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుల హన్మాండ్లు మాట్లాడుతూ.... రెడ్డీలు, రావులు అనాదిగా బీసీ ప్రజలను మోసం చేస్తూనే వస్తున్నారని బీసీలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వాలు నెలకొల్పి బీసీలను పట్టించుకోవడం లేదని అన్నారు. బీసీ రాజ్యం రావాలంటూ బీసీ ప్రజలు ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని త్వరలో రాజ్యాధికారం స్థాపించబోతున్నామని అన్నారు. తీన్మార్ మల్లన్న సారథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి ప్రజాసేన పార్టీ తరపున పూర్తి మద్దతు పలుకుతున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమాన్లు ప్రకటించారు. బీసీ రాజ్యాధికారం నెలకొల్పే దిశగా అడుగులు వేస్తున్నామని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న విజయ బావుట ఎగురవేస్తారని హనుమండ్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షులతోపాటు ప్రజాసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంకటహార చతుర్దశి గణపతి పూజ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం సంకటహర చతుర్దశి గణపతి పూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి హోమం, నవగ్రహ హోమం, సుబ్రహ్మణ్య హవనం, హనుమత్ హవనం, గణపతికి విశేష అభిషేకం, దుర్వార్చన తదితర పూజాది కార్యక్రమములను ఆలయ ప్రధాన అర్చకులు విజయభార్గవ శర్మ, అర్చకులు చందర్ రావులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఉప్పల్‌లో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం భయంకరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్లమ్మ గుడి నుంచి ఇంటికి వెళ్తున్న గుడెల్లి అంజి అనే వ్యక్తి పల్సర్ 220 మోటార్ సైకిల్ పై వెళ్తుండగా, ఎల్లమ్మ గుడి ఆర్చ్ సర్కిల్ వద్ద సిమెంట్ బస్తాలతో దేశరాజుపల్లి వైపు వెళ్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అంజిని గ్రామస్థులు 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని సిఐ హరికృష్ణ తెలిపారు.

## మార్క్ ఫెడ్ ద్వారా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### -మార్క్ పెయిడ్. ఎండి శ్రీనివాసరెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మొక్కజొన్నకు మద్ద ధర కల్పిస్తూ మార్క్ పెయిడ్ ద్వారా కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ ఎండి ఎండి శ్రీనివాసరెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుక్ర వారం లేఖ రాశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూఉత్తర తెలంగాణ జిల్లాలకు వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై ఆధారపడి జగిత్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేయటంతోపాటు మొక్కజొన్న కూడా ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం ప్రస్తుతం ఖరీఫ్ మొక్కజొన్న దాదాపు 50వేల ఎకరాల వరకు సాగు చేయడం జరిగింది ఈ పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దళారులకు అడ్డుకట్ట వేసేందుకు సకాలంలో ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతోపాటుగా గత సంవత్సరం మొక్కజొన్నకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించటంలో భాగంగా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలబడింది ప్రస్తుతం ఈ ఖరీఫ్ పంట నుండి మొక్కజొన్న క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.2400గా ప్రకటింపబడటంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించేదుకు తగు చర్యలు చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది వాస్తవముగా మొక్కజొన్న, కోతుల బెడద అధికం కావటంతో, రైతాంగం కోతుల నివారణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

# మెట్‌పల్లి వార్త



## సాయి శ్రీనివాస హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



సాయి శ్రీనివాస హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాయి శ్రీనివాస హాస్పిటల్లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ బెజ్జారపు మురళి ప్రారంభించగా ఇట్టి శిబిరానికి సికింద్రా బాద్ యశోద హాస్పిటల్ మరియు సాయి శ్రీనివాస హాస్పిటల్ వారు సంయుక్తగా నిర్వహించిన శిబిరం హాస్పిటల్ ఛైర్మన్ బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ శిబిరానికి అధిక సంఖ్యలో రోగగ్రహీస్తులు హాస్పిటల్ కి వచ్చి వారికి ఉన్న సమస్యలపై వైద్యులకు వివరించగా వారికి తగిన చికిత్స అందించి మందులు, టానికులు, మాత్రలు ఉచితంగా హాస్పిటల్ సిబ్బంది పంపిణీ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ఛైర్మెన్, ఫౌండర్ బెజ్జరపు శ్రీనివాస్, మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్ హాస్పిటల్ డాక్టర్ వెంకట సాయి ఎం డి,రిటైర్డ్ హెడ్మాస్టర్ బెజ్జారపు మురళి, ఎండీ ఆఫీస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి, కంబ సురేష్, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంతోనే సమాజం అభివృద్ధి

సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

మెట్ పల్లి కల్చరల్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ గదిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ, రోజు,రోజుకి పెరుగుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక రోగులకు మరియు వికలాంగులకు చట్టపరమైన అనేక హక్కులు ఉన్నాయని,వారిపై వివక్ష చూపితే చట్ట ప్రకారం శిక్షార్హులు అని వివరించారు. ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## సీజేఐపై జరిగిన దాడిపై నిరసన

### నేడు గంభీరావుపేట బంద్ కు పిలుపు

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం అధ్యక్షతన శనివారము మండల కేంద్రంలో బందుకు పిలుపునిచ్చారు. స్థానిక పాటీ రాజం విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి తొలగించి అతని సభ్యత్వాన్ని రద్దు చేసి, తక్షణం అతనిపై ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీజేపై దాడి ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, టేకుమల్ల బాలయ్య, తోడేటి సుదర్శన్, టేకుమల్ల రాజు, దోసల శంకర్, జీడి వెంకటేష్, శ్యాంసుందర్, టేకుమల్ల చక్రధర్, గాదం సంకీర్తన్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్యతో కలిసి నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 23 నెలల రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలు హరిగోశ అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతోపాటు 420 గ్యారంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మగవారిపై చార్జీల కొరడా గులిపిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క ప్రజలు సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను గడప గడపకు తీసుకెళ్లి ప్రతి ఒక్క బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో ఇప్పటికి ఆదరణ ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వారి తీరును ప్రజలు అస్యహించుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఒక్కరికి అందజేశారు. సమావేశంలో మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్, పెద్దవేని వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంధ్యాడ పు రాజు, మోతే రాజిరెడ్డి లతోపాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ తరహా ఉద్యమం

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*

విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ ఉద్యమ తరహా ఉద్యమం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 9 పై హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ల పై కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన రాజకీయపరమైన పోరాటం చేస్తామని 42!! రిజర్వేషన్లు సాధించి తీరుతామని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం బీసీ కులగన చేసి డెడికేషన్ కమిషన్ వేసి చట్టసభలలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్, రాష్ట్రపతికి అట్టి బిల్లులను పంపించారని తెలిపారు. ఆరు నెలలుగా ఆ బిల్లులను ఆమోదించక పెండింగ్ లో పెట్టడం శోచనీయమన్నారు. జీవో నెంబర్ 9 ప్రకారం స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం కల్పిస్తూ జిఓ ఇచ్చిందని దీనివలన స్థానిక సంస్థల ఎన్నికలలో



రాజ్యాధికారం బీసీలకు సాధ్యమైందన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ , జిల్లా అధికార ప్రతినిధి బండారు బాల్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు నంది కిషన్,పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు గోలి వెంకటరమణ,యాదవ సంఘం జిల్లా నాయకుడు తోట్ల రాములు,బీసీ సంఘం నాయకులు బోయినీ శ్రీనివాస్, తోట్ల మల్లేష్ , భూదం ఆంజనేయులు, బిసి యువజన సంఘం జిల్లా నాయకుడు చెన్నమనేని రాజకుమార్, నాయకులు సామల తిరుపతి ఇల్లంతకుంట తిరుపతి, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు యజమానిపై కేసు నమోదు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ రేషన్ షాపు యజమానిపై శుక్రవారం కేసు నమోదు అయింది.ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందడము లేదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ డి జి ఆర్ వో ద్వారా విచారణ జరిపి, షాపులో ఉన్న చెడి పోయిన బియ్యం ను వాపస్ తీసుకొని నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేసి,ప్రజా హక్కు ను కాపాడుటకు సివిల్ సప్లయర్ గోదాము ద్వారా ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణి అయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని ఆనంద్ ఆదేశించారు.కార్యాలము కు10 రోజులు వరకు నివేదిక పంపించాలని ఆదేశించనైనది

## గంజాయి పట్టివేత ముగ్గురు యువకుల అరెస్ట్

ఇల్లంతకుంట,ప్రభాతవామ్తండలంలోని చింతలకుంటపల్లి గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద సాయంత్రం గంజాయి అమ్మడానికి పూనుకున్న ముగ్గురు యువకులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సి ఐ మొగిలి తెలిపారు.వచ్చిన సమాచారం మేరకు గంజాయి అమ్ముటకు ప్రయత్నం చేసిన మండల పరిధిలోని అనంతగిరి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రెడ్డి రాకేష్ రెడ్డి, ఉప్పల ప్రణీత్ రెడ్డి,మాసం మనీష్ కుమార్ లను స్థానిక ఎస్ ఐ అశోక్ తో పాటు సిబ్బంది పట్టుకొని వారి వద్ద నుండి 103 గ్రాముల గంజాయి ని స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాధీన పరుచుకున్నామన్నారు. స్థానిక రెండవ ఎస్ ఐ లక్పతి కేసు నమోదు చేసినట్లు సూచించారు

## యువత డ్రగ్స్ వినియోగించవద్దు

### జీవితాలను నాశనం చేసుకోవద్దు డ్రగ్స్ రవాణా చేసిన విక్రయించిన కఠిన చర్యలు టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్



*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*

:యువత డ్రగ్స్ వినియోగించవద్దని టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ కేంద్రంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా జగిత్యాల ఎస్డిపిఓ డి. రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ నార్కోటిక్ డాగ్ , బిడి టీమ్ సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణం లో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంగణం చుట్టుపక్కల ప్రదేశాల్లో ముమ్మర తనిఖీలు చేశారు ఇందులో భాగంగా టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ బారినపడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని డ్రగ్స్ జోలికి ఎవరు పోవద్దు అని అదేవిధంగా డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం దృష్టి పెడుతు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేసే వారిని పట్టుకొని కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## వాహనాల టాక్స్ లు సకాలంలో చెల్లించాలి

*ఎంవిఐ వంశీధర్ సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వాహన యజమానుదారులు టాక్స్ లను సకాలంలో చెల్లించాలని ఎం వి ఐ వంశీధర్ తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో 10 వాహనాలను ఎం వి ఐ వంశీధర్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎం వి ఐ మాట్లాడుతూ వాహన తనిఖీలో భాగంగా సరియగు వాహనముల పత్రాలు లేని అధిక లోడ్ తీసుకువెళుతున్న వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. పర్మిట్ లను వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వాహనం వెంట పెట్టుకోవాలని సూచించారు. టాక్స్ కట్టకుండా రోడ్డుపై వాహనములను తిప్పిన వారి వాహనములకు 200!! అపరాద పన్నుతో టాక్స్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీల్లో సహాయక మోటారు వాహనముల అధికారి పృథ్వీరాజ్ ,సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్ సౌమ్య, రమ్య పాల్గొన్నారు.

## పట్టు పితాంబరం చీర నేసిన వెల్ది హరిప్రసాద్

*సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :*



రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన నేత కళ కార్మికుడు వెల్ది హరిప్రసాద్ చేనేత మగ్గంపై శతాబ్ది కాలం నాటి పట్టుపితాంబరం చీరను తయారు చేశారు. 60 రోజుల పాటు శ్రమించి ఈ చీరను నేచాడు. చీర 660 గ్రాములు బరువుంటుంది ఇందులో 362 గ్రాములు వెండి ఉపయోగించి తయారు చేయడం జరిగిందన్నారు. చీర రెండు పక్కల అంచులు రన్నింగ్ లో వస్తుంది కానీ ఈ చీరలో బార్డర్ బుటా మరియు మీనా వర్క్ అన్నీ కూడా చేతితో పెట్టి వేయడం విశేషం అన్నారు.

## పది విద్యార్థులకు అల్పాహారం

*, ప్రభాతవార్త:గంభీరావుపేట*



మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం అల్పాహారం అందించే కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక తరగతులు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సాయంత్రము వరకు ఉండాల్సిన అవసరం ఉండడంతో విద్యార్థులకు అల్పాహారం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవడానికి అల్పాహారం తోడ్పడి వారికి ప్రయోజనం చేకూరుతుందని ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. తల్లితండ్రుల సహకారంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, శనిగరం నారాయణ, గుడి కాడి కొమరయ్య, అజ్మీర కవిత, జడల విజయ శ్రీ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం కొడిమ్యాల బంద్..

**42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

బీసీలకు జరుగుతున్న అన్యాయం, రాజకీయ పార్టీల నిర్లక్ష్యం, ప్రభుత్వాల అణచివేతకు వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో శుక్రవారం రోజున బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో పట్టణ బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు ప్రజలు, యువత, వ్యాపార వర్గాలు విస్తృతంగా స్పందించాయి. ప్రారంభం నుండి వెనుకబడిన వర్గాల పట్ల కొనసాగుతున్న చిన్నచూపును ప్రజలు తీవ్రంగా విమర్శించారు. రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలను అణిచివేత ధోరణిని వారు ఖండించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి తరువాత కోర్టు స్టే వచ్చేలా చేసి మోసం చేయడం దారుణం అని నేతలు మండిపడ్డారు. బీసీలతో పాటు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మైనార్టీలు ఐక్యంగా పోరాడితేనే మన హక్కులు సాధ్యమవుతాయని



పిలుపునిచ్చారు. పట్టణ వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు బంద్‌కు మద్దతు తెలిపారు. బీసీల హక్కులు కాపాడుకోవాలంటే ఐక్యతే శక్తి అని, హక్కులు సాధించేదాకా మా పోరాటం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ బంద్‌లో అన్ని కుల సంఘాల ప్రతినిధులు, యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**మానసిక ఆరోగ్యంపై అవగాహన**

**మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానమే**

**- డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి అధ్యక్షతన, డాక్టర్ బి. రజని దేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై వివరించారు. డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఎదుర్కొంటున్న పరీక్షల ఒత్తిడి, పోటీ వాతావరణం, ఆందోళనలు ఇవన్నీ మానసిక సమతుల్యతను దెబ్బతీసే అంశాలు కాబట్టి మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా పరిగణించాలి. ప్రతిరోజూ ధ్యానం, సమయపాలన, సానుకూల ఆలోచన, మరియు సమతుల ఆహారం వంటి



అలవాట్లు మనసును ప్రశాంతంగా ఉంచుతాయి, విద్యార్థులు తమ భావోద్వేగాలను సమన్వయం చేసుకోవాలని అని అన్నారు. మానసిక ఆరోగ్య అవగాహన విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, జీవితంలో సానుకూల దృక్పథం పెంపొందించుకోవడానికి ఎంతో ఉపకరిస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జె. స్వప్న, ఎస్. సుధామ, ఆర్. సతీష్ కుమార్, కె. అనూష, టీ. కృష్ణవేణి, సృజన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో భేటీ బచావో భేటీ

సారంగాపూర్ ప్రభాత వార్త:

సారంగాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం మహిళ సాధికారత ఆధ్వర్యం లో బేటి బచావో బేటి పడావో పథకం లో భాగంగా, జాగృతి మండల సమాఖ్య మీటింగ్.. సందర్భంగా, , అవగాహన సదస్సు నిర్వహించారు ఇందుకు గాను మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్, సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం, మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించారు. 100,112,181,14567,1098,1908,1930 సఖి సేవలు, అంగన్వాడి



సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి సైబర్ క్రైమ్ గురించి,డ్రగ్స్ గురించి, షి టీమ్ గురించి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీమతి చంద్రకళ రమేష్ సీసీ, ప్రభాకర్ సీసీహరిత. అకౌంటెంట్షి టీమ్ మెంబర్ పూజిస్టాఫ్, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియంలో జరుగుతున్న పాఠశాలల క్రీడలలో భాగంగా శుక్రవారం చివరి రోజు అండర్ 17బాలుర కబడ్డీ. ఖో ఖో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలు. కబడ్డీ ప్రథమ. మెట్పల్లి, ద్వితీయ రాయికల్ మండలం. ఖో ఖో, ప్రథమ, కోరుట్ల, ద్వితీయ మేడిపల్లి, వాలీబాల్, ప్రథమ మెట్పల్లి,ద్వితీయ వెల్గటూర్ మండలం లు గెలుపొందినవి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా క్రీడల అధికారి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాక్రీడల విషయంలో తన వంతు సహాయ సహకారాలు ఎళ్ల వేళల ఉంటాయని తెలిపారు అదే విధంగా విజేతలకు బహుమతులు అందచేశారు. జిల్లా క్రీడల కార్యదర్శి చక్రధర్ రావు గత నాలుగు రోజులు గా జరిగిన క్రీడల నివేదికను సమర్పించారు.



కార్యక్రమంలో డి ఇ ఓ రాము ,పేట జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్,డైరెక్టర్ గంగాధర్, పీడీ లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మీ రామ్ నాయక్,రాజమల్లయ్య, అజయ్,కోటేశ్వరరావు,గంగాధర్, సాగర్ ,దయాకర్, మల్లీశ్వరి, వెంకట్ లక్ష్మీ, జమున, మాధవి లత, స్వప్న,, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## హోంగార్డ్ అంజయ్యకి జిల్లా పోలీసులు ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హోంగార్డు అంజయ్య ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం




కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

జగిత్యాల వార్త

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలో చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, సంకటహర చతుర్థి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ల రాజన్న, వోద్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వోద్నాల లత, వద్లగట్ల స్వాతి, ప్రసన్న, రజిత, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో, కొల్వాయి గ్రామాలలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఏ డి ఇ సింధు శర్మ , ఏ.ఈ శ్రీనివాస్ రైతులతో ముఖాముఖి గా మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల గురించి స్టార్టర్ ఇనుప డబ్బాలు వాడొద్దని ప్లాస్టిక్ డబ్బాలు ఉపయోగించాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్ ఇన్స్పెక్టర్ రామచంద్రం లైన్మెన్ సతీష్ ,సబ్ ఇంజనీర్ రాకేష్, శేఖర్ సంపత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జగిత్యాల విద్యార్థినిలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామంలో జరగనున్న స్ జి ఫ్ అండర్ 19 బాలికల కబడ్డీ పోటీలకు జగిత్యాలకు చెందిన ఇందుప్రియ,శ్రీజ,హారిక ఎంపికై అయినట్లు జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,శిక్షకులు అరె తిరుపతి తెలియజేశారు.

# ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన అల్ఫోర్స్ అధినేత

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

భగవంతుని ఆరాధించడం ద్వారా ఎన్నో శుభ ఫలాలు కలుగుతాయని, ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు అధికంగా సిద్ధిస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రతినిధులతో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పురాతన ఆలయాలను సంరక్షించవలసిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ప్రాచీనమైన ఆలయాలు చాలా శక్తివంతమైనవని, వాటి పరిరక్షణకై ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని సూచించారు. భారతదేశంలో అనేక ఆలయాలు ఉన్నాయని ప్రతి ఆలయానికి ఒక ప్రత్యేకత ఉన్నదని గంగాధర మండలంలోని వెంకంపల్లి లో గల రామలింగేశ్వర ఆలయం సైతం చాలా ప్రఖ్యాతిగాంచినదని, మహిమాన్వితమైనదని వారు గుర్తు చేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ అభివృద్ధికై రూ.1,16,000/




విరాళం అందజేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పలు కార్యక్రమాలకు సైతం ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందవేణి వెంకట్, సహస్ర జూనియర్ కళాశాలల అధినేత, ఆలయ కమిటీ చైర్మన్ సంకటి శ్రావణ్,పల్మరి సతీష్ యాదవ్,పల్మరి సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోషకాహారంపై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు. మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ రోజుల్లో చాలామంది అధిక బరువు తో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగించడమేనని పేర్కొన్నారు. తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు. లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే(వండే) విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్,



కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలకు పరిష్కార వేదిక శుక్రవారం సభ

శంకరపట్నం, ప్రభాతవార్త:

మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు అంగన్వాడి



కేంద్రాలలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ వేదిక నిలుస్తుందని సిడిపిఓ శ్రీలత అన్నారు. శుక్రవారం మెట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, మహిళలకు పౌష్టికాహార పోషణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో చందు నాయక్ హాజరైమాట్లాడుతూ, రక్తహీనత అరికట్టేందుకు చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని, నిర్దేశించిన మేరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ మహిళ శుక్రవారం సభలో పాల్గొని, తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య, కుటుంబ సమస్యలు కూడా అధికారులకు చెప్పుకోవాలని సూచించారు. సంబంధిత సిబ్బంది వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని, దీంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగి మానసిక ఆందోళన తొలుగుతుందన్నారు. ప్రశాంత జీవనం గడిపే అవకాశముంటుందన్నారు. ఆరోగ్య సమస్యలపై అన్ని ప్రభుత్వాస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, డాక్టర్ మనోచిత్ర సూపర్వైజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎంలు చిన్నపిల్లలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి స్వెటర్లను పంపిణీ చేసిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

వర్షాకాలం, చలికాలం నేపథ్యంలో విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,సిపి గౌష్ ఆలం 300 మంది హోం గార్డ్స్ కు రేయిన్‌కోర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో, చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఈ రేయిన్‌కోర్ట్స్, శీతాకాలపు స్వెటర్ లను సద్వినియోగం చేసుకోవాలి. విధి నిర్వాహణలో వీటిని అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) భీంరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి హోం గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ లో వారి స్వగృహం లో కలిసి పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

# కరీంనగర్ వార్త



# 42 శాతాన్ని హైకోర్టులో అడ్డుకోవడం సిగ్గుచేటు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్

మానకొండూర్, ప్రభాతవార్త:



బీసీలను అణిచివేసేందుకే అగ్రవర్ణాల వారు 42 శాతాన్ని అడ్డుకొని హైకోర్టులో పిటిషన్ వేయడం సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని పచ్చునూర్, వేగురుపల్లి గ్రామంలో బీసీ నాయకుల కోమల్ల కుమార్ ముదిరాజ్, బండారు మల్లయ్య ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే ఇచ్చినందున,ఆ స్టేను వెంటనే ఎత్తివేసి,అలాగే ఎవరైతే అగ్రకులాల వారు కోర్టులో పిటిషన్ వేసినారో, వారు వెంటనే పిటిషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రహదారుల పై ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్ పటేల్ , మానకొండూరు మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వీర్ల దిలీప్ కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ బీసీలకు 42 శాతాన్ని రిజర్వేషన్ అమలుపరుస్తున్న తరుణంలో రెడ్డి సామాజిక వర్గం నాయకుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, బైక శ్రీకాంత్, జిల్లెల్ల వేణు, పిట్టల మల్లేశం, భోయిని అంజయ్య,బండి సదయ్య, ముత్తునూరి తిరుపతి,కోమల్ల సురేష్,కోమల్ల నరేష్,పోలు రాయమల్లు, పిట్టల శంకర్,పూసల కొమురయ, బోయిని అనిల్,కణ్ణం శ్రీధర్, పున్నం మల్లయ్య, చర్లపల్లి నరసయ్య, కోటా శ్రీశైలం, చింతకాయల శ్రీనివాస్, కోలా రాజేశం, లాగల రాజయ్య, కోలా రాజయ్య, కుల శంకరయ్య, ఎడ్ల భద్రయ్య పటేల్, ముంజ శంకరయ్య, కోట పోచమ్మ లో, చిట్ల స్వామి, ఇట్టనేని రవి, ఆసరి రాజమల్లు, దాడిచర్ల సంపత్, ఇట్టవేణి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# దేవంపల్లి గురుకులం తనిఖీ చేపట్టిన ఎంపీడీవో

మానకొండూర్: ప్రభాతవార్త :





మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని మండల ఎంపీడీవో వివి. వరలక్ష్మి మ్మ, మండల పంచాయతీ అధికారి సతీష్ రావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ తనిఖీలు చేశారు. గురుకుల విద్యాలయంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత రెండు రోజుల క్రితం గురుకుల విద్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. గురుకుల విద్యాలయం ఇంచార్జి ప్రిన్సిపాల్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీశారు. విద్యార్థుల మరుగుదొడ్లు శుద్ధిచేయడం లేదని,స్నానాలకు నీరు లేదని,తాగునీటి సమస్య ఉందని,ఇంచార్జి ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని,ప్రిన్సిపాల్ ను వెంటనే బదిలీ చేసి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను ఇవ్వాలని,విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన అధికారులు శుక్రవారం గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. హాస్టల్ లో మరుగుదొడ్లు,స్నానపు గదులు,వంటగదిని పరిశీలించారు. విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రైల్వే అధికారులు ప్లానింగ్ ప్రకారమే.. రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగాలి..

## ఎంపి ఈటలకు రైతుల విజ్ఞప్తి..





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్, మడిపల్లి గ్రామాల మధ్యన రైల్వేగేట్ స్థలంలో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ విజ్ఞప్తుల మేరకు కొద్ది రోజుల క్రితం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఉన్నతాధికారులు ఇటీవల సర్వే నిర్వహించి, ప్లానింగ్ చేసారని బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశంలో రోడ్డు సైడ్ టెస్టింగ్ బోర్డు పెట్టి సాయిల్స్ పరీక్షలు నిర్వహించి, నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వ స్థలం కాకుండా ప్రైవేట్ రైతుల స్థలాన్ని సేకరించడం జరిగిందని, ఆ స్థలంలో బ్రిడ్జి కట్టకుండా కొందరు అడ్డుపడుతున్నారని, రైల్వే బోర్డు అధికారుల నిర్ణయం మేరకే మడిపల్లి-చెల్పూర్ రెండు గ్రామాల ప్రజలకు మేలు జరిగే విధంగా బ్రిడ్జి నిర్మాణం యధావిధిగా జరగాలని శుక్రవారం సాయంత్రం మడిపల్లి- చెల్పూర్ గ్రామాలకు చెందిన రైతులు సురేందర్‌రెడ్డి, యండి నజీర్, లింగారెడ్డిల ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ పత్రంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం సమీపంలోని 18ఈ గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణా నికి సంబంధించిన విషయంలో అధి కారులు ఎవరి ఒత్తిడికలకు తలొగ్గకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక నష్టం జరగకుండా రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ ప్రదేశంలోనే బ్రిడ్జి నిర్మిం చాలని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బ్రిడ్జికి అనుబంధంగా ఉన్న రెండు గ్రామాల మధ్యన ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్న సమయంలోనే ఐదు కోట్ల రూపాయలతో తారురోడ్డు నిర్మించారని, మడిపల్లి, చెల్పూర్ వాగుపై రెండు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ బ్రిడ్జి, తారు రోడ్డు మూలంగా ఇల్లంద కుంట మండలంలోని కనగర్తి, శ్రీరాముల పల్లి, లక్ష్మాజిపల్లి, జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, కమలాపూర్ మండలంలోని భీంపెల్లి గ్రామాల ప్రజలు నిత్యం వారి అవసరాల నిమిత్తం తరుచు హుజురాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు ఈ గ్రామాల ప్రజల ప్రయాణి చేస్తుంటారని ఈ గ్రామాల ప్రజలకు సుమారు 15కిలోమీటర్ల దూరం తగ్గుతుందని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. మడిపల్లి గ్రామ శివారును ఆనుకుని, పలు గ్రామాల రైతులకు వ్యవసాయ భూములు ఉన్నాయని, నిత్యం వందలాది మంది ఇరువైపుల గేటు దాటు తుంటారని వారు పేర్కొన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగా బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డు కుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. రైల్వే అధికారులు చేసిన ప్లానింగ్ ప్రకారమే బ్రిడ్జి నిర్మాణం జరిగి తీరాలని బిజెపి నాయకులు సురేందర్‌రెడ్డి, నజీర్, లింగారెడ్డిలు విజ్ఞప్తి చేసారు.

# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి

-- వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్...

-- బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు...



**వీణవంక, ప్రభాత వార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలకారణమైన ఓటు హక్కును బిజెపి హరిస్తుందని, దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ పడుతున్నాడని, ఆ పోరాటానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు. దీనికి ముందు మండలంలోని కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... వీణవంక లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యా లయం ఉపయోగించుకోవాలని సూచించారు. దేశములో బిజెపి పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పాడని, దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరాడు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంక లో ప్రారంభించామన్నారు. ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డిసిసి కార్యాలయానికి పంపారు. అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని, దీన్ని ఐదు రోజులలో పూర్తి చేయాలని కోరారు. ప్రజల్లో ఓటు చోరీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

-- బిసిల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్... ప్రణవ్....

బిసి రిజర్వేషన్ల పై కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధి ఉందని, దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం ఇచ్చే వరకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ బిసి ల కోసం కొట్లాడుతుంటే, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-- కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

వీణవంక మండలంలోని మల్లన్న పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మండల గట్టయ్య, ఘన్ముకులలో మార్కెట్ డైరెక్టర్ రషీద్, రామ్ రెడ్డి, సమ్మిరెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ లోకి రాగా నియోజకవర్గ ఇంఛార్జి ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొదట పిసిసి అధ్యక్షుడు కర్ర భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, యువ నాయకుడు కొమ్మిడి రాకేశ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు సునీల్, శ్రీపతి రెడ్డి, సతీష్, రషీద్, ఆలయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్, పంజాల సతీష్, ఒరెం శ్రీనివాస్, పత్తి సమ్మిరెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ బృందం సమావేశం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లాడుతూ.... 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద ఎనిమిది కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద జరిగిన పనులను సామాజిక తనిఖీ బృందం ఆడిట్ చేస్తుందని, గ్రామాల్లో పనులను పరిశీలించి, లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ రంజిత్ మాట్లాడుతూ... గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను పారదర్శకంగా పరిశీలిస్తామని, గ్రామస్థాయిలో నిర్వహించే రికార్డులు సకాలంలో అందజేయాలని కోరారు. ఉపాధి హామీ కూలీలతో చర్చించి, వారి వివరాలు సేకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఆర్పీలు కళ్యాణ్, శంకర్ లతో పాటు ఇతర డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# పోతిరెడ్డిపేట పోచమ్మ దేవాలయానికి పలువురు విరాళాలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలోని పోచమ్మ దేవాలయానికి శుక్రవారం పలువురు విరాళం అందజేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి తెలిపారు. మంకమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని తేజశ్రీ, రజినీకాంత్ దంపతులు 50,016 రూపాయలు, జాహ్నవి గ్యాస్ ఏజెన్సీ అధినేత సంగెం రాజేందర్ - శృతి దంపతులు 10,016 రూపాయలు దేవాలయ అభివృద్ధి కోసం దేవాలయ కమిటీకి విరాళంగా అందించారని తెలిపారు. మహిమ గల పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కోసం విరాళాలు అందించిన వారికి పోచమ్మ దీవెనలు ఉంటాయని పుల్లాచారి అన్నారు.

# వేతనాల కోసం ఉద్యోగుల నిరసన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**




తమ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల నిరసిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో పని చేసే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు శుక్రవారం ఆసుపత్రి ముందు మోన ప్రదర్శన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. వేతనాలు సక్రమంగా అందక పోవడంతో తమ ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ప్లకార్డులు చేత పట్టుకొని నిశ్శబ్దంగా నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరి వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వేతనాలు ఆలస్యం వల్ల కష్టాలు పడుతున్నామని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఎం ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్ ను ప్రారంభించిన సిఐ



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామాన్ని శుక్రవారం మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్ కొత్త కార్యక్రమం ద్వారా జిల్లా సిపి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి వి. మాధవి పర్య వేక్షణలో జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు సంద ర్శించారు. ఈ సందర్భంగా సిఐ గ్రామస్థులకు సైబర్ నేరాలు, సిసి కెమెరాల ప్రాముఖ్యత పై వివరించారు. దీనిపై స్పందించిన గ్రామస్థులు పది వేల రూపాయలు సిసి కెమెరాలకు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పౌరులు కోరిన సమాచారాన్ని అందించండి

### ఆర్టిఐ అవగాహన సదస్సులు అడిషనల్ కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఈ నెల 5 నుండి 12 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు పురస్కరించు కొని సమాచార హక్కు చట్టం 2005 పై రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది జవాబుదారీ తనంతో భాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఆర్ టి ఐ ప్రకారం కోరిన సమాచారాన్ని పారదర్శకంగా ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ , సమాచారాన్ని సకాలంలో అందిస్తామ ని , స్వచ్ఛందంగా సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తామని, పని తీరులో పారదర్శకతను , జవాబుదారీ తనాన్ని పాటిస్తామని సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా రోడ్లు భవనాల శాఖ జగిత్యాల డివిజన్



సూపరిండెంట్ , ఆర్ టి ఐ రీసోర్స్ పర్సన్ కిషన్ సమాచార హక్కు చట్టం – 2005 లో పేర్కొన్న వివిధ అంశాల పై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు , ఎ సి పి శ్రీ హరి , ఆర్ ఓ ఆంజనేయులు, అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మోనిక . మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లికి చెందిను సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీలో చేరిన వారికి గురువారం కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మాజీ ఎంపిటిసి ఎర్రం లక్షి ్మతోపాటు కడారి చంద్రయ్య, అమరగోని లింగయ్య, అంజయ్య తదితరులున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలీఠాకూర్, మార్కెట్ కమిటీ ్చైర్మన్ గడ్డం తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బోనాల నిర్వహణకు అంగీకారం హర్షణీయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 1వ ఇంక్లయిన్‌లో డిసెంబర్ 19న దుర్గామాత గుడి వార్షికోత్సవం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడానికి అంగీకారం తెలపడం హర్షదాయకమని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యులు అన్నారు. బోనాల నిర్వహణను ఆర్జీ 1 యాజమాన్యం చేపట్టాలని కోరుతూ అసోసియేషన్ బాధ్యులు లింగ మూర్తి, రాంచందర్, జనగామ స్వప్న, రామగిరి అంకుల్ తదితరులు సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్‌లను కలిసి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

నేటి ఉదయం 09:00 గం"ల నుండి 11:00గం"ల వరకు జూలపల్లి విద్యుత్ ఉప కేంద్రములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.విద్యుత్ ఉపకేంద్రం మారమ్మత్తుల దృష్టా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ పి.హరీష్ తెలిపారు.

### లైసెన్స్ లేకుండా

## వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

### అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ట్రేడ్ లైసెన్స్ లేకుండా సీజనల్ వ్యాపార విక్రయాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు .తాత్కాలిక కాల వ్యవధికి నిర్వహించే వ్యాపారాలు, టపాకాయల అమ్మకాలు , ఉన్ని దుస్తుల విక్రయాలకు కూడా ఆన్ లైన్ లో తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉందని తెలిపారు . ఆన్ లైన్ లో మున్సిపల్ వెబ్ సైట్ సందర్శించి దుకాణం వివరాలు, కొలతలు నమోదు చేసి ఫోటో అప్ లోడ్ చేసిన తరువాత జనరేట్ అయిన బిల్లు చెల్లిస్తే తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ట్రేడ్ లైసెన్స్ జారీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నందున సీజనల్ వ్యాపారాలు చేసే వారు కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా నేరుగా ఆన్ లైన్ లోనే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## అట్టహాసంగా క్రిష్ణవేణిలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**







గోదావరిఖని మార్కండేయకాలనీలోని క్రిష్ణవేణి హైస్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సి) కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ, ప్రాజెక్టులు ప్రదర్శించి, తమ ప్రతిభను వినూత్నంగా చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ మంజూల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ఎంతో గొప్ప అవకాశమని, ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 14, 15 తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్‌లో జరుగనున్న సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ సెంటర్‌లో మహాసభల పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, అధికారులుతమ వంతు సహాయ సహకారాలు అందించి మహాసభల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, మున్సిపల్ నాయకులు లక్ష ్మయ్య, రాజు, రాణి, లక్ష ్మణ్, దేవమ్మ, లక్షి ్మ తదితరులున్నారు.

## వ్యాపారులకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని గాంధీ చౌరస్తా నుంచి రీగల్ షూ మార్ట్ చౌరస్తా, లక్ష్మీ ్మనగర్ ఏరియాలో గల వ్యాపారులను రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు, ఎస్ఐ జి.హరిశేఖర్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా వ్యాపారులకు వారు ట్రాఫిక్ విషయంలో పలు సూచనలు చేశారు. వ్యాపారులతో ఏసిపి మాట్లాడుతూ వాహనాలు రోడ్డుపై నిలుపరాదని, దుకాణాల ముందు వాహనాలను నిలుపకూడదని, రోడ్డుపై వాహనాలు నిలిపితే జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. షాపుల ముందు ఎవరూ కూడా వాహనాలు నిలుపకుండా నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టండి

### -ఎకో బజారా పోస్టర్ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో కళాశాల స్థాయి ఎకో బజార్‌కు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ హరిత దళం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్లాస్టిక్ వస్తువుల వాడకం వలన వచ్చేటువంటి అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయకర్త జి.అంజన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వస్తువ్కులైన క్యారీ బ్యాగ్స్, ప్లేట్స్, ప్లాస్టిక్ గ్లాసులు వంటివి వాడకుండా వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులు, స్టీల్ బాక్సులు, గాజు, పింగాణి వస్తువులను వాడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చేటువంటి అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ.మనోహర్, అంజన్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రణాళిక కోసం మాజీ సర్పంచుల సమావేశం



**చొప్పదండి ప్రభాతవార్త,**

మరికొద్ది రోజుల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భవిష్యత్తు ప్రణాళిక కోసం కొందరు మాజీ సర్పంచులు పార్టీలకు అతీతంగా సమావేశాన్ని నిర్వహించుకున్నారు ఈ మేరకు పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో 201318 లలో సర్పంచిగా మండలంలో బాధ్యతలను నిర్వహించిన వారు సమావేశాన్ని నిర్వహించుకున్నారు గతంలో వారు చేసిన అభివృద్ధి నేటి పరిస్థితులను బేరీజు వేసుకొని భవిష్యత్తులో రిజర్వేషన్లు అనుకూలిస్తాయా లేదా అనే వాటిపై చర్చించుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం బిసి బిల్లు 42!! పై హైకోర్టు స్టే ఇవ్వడంతో తాత్కాలికంగా ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్లు వెనక్కి తీసుకున్న సంగతి మనకు తెలిసింది ఈ సమావేశంలో బీసీలు ఎస్సీలు ఓసీలు కూడా పాల్గొని పార్టీలకతీతంగా సమావేశం అయ్యారు బీసీ లకు 42!! రిజర్వేషన్ కు హైకోర్టు ఓకే చెబితే మాత్రం ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు యధావిధిగా ఉంటాయని ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం రిజర్వేషన్లు మారే అయ్యే అవకాశం ఉంటుందని ఉంటుందని చర్చించుకున్నారు మళ్ళీ బరిలో నిలిస్తే ఎలా ఉంటుంది అని ఒక్కొక్కరు తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ గంటల రమణారెడ్డి గన్ను శ్రీనివాస్ రెడ్డి మునిగాల సుధాకర్ గౌడ్, కర్రే శ్రీనివాస్ నిర్మల మల్లేశం ఎన్నం మనోహర్ పురం రాజేశం ముష్కే వెంక రెడ్డి కొత్తూరు శంకర్ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

# క్షత గాత్రులకు సత్వర సేవలు అందించాలి

**108 అంబులెన్స్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్**



**చొప్పదండి ప్రభాతవార్త,** క్షత గాత్రులకు సత్వర వైద్య సేవలు అందించేలా 108 సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం చొప్పదండి మండల కేంద్రం లోని 108 అంబులెన్స్ ను తనిఖీ చేసి. సిబ్బంది అందిస్తున్న సేవలు, ఔషధాలు ,రికార్డులు, వైద్య పరికరాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లాల కుమార్, పైలెట్ దీకొండ సుధాకర్ ఉన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి ఉంటేనే ఉన్నత శిఖరాలకు

**మల్యాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ**



**మల్యాల, ప్రభాతవార్త** విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదుగుతారని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అన్నారు.. శుక్రవారం మల్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదవాలని పిలుపునిచ్చారు.. అప్పుడే తాము ఏర్పరచుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థాయికి చేరగలుగుతామన్నారు.. ప్రతిరోజు విద్యార్థులు సమయానికి కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని తమకు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.. అంతేకాకుండా ,జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమని, ఈ దశలోనే విద్యార్థులు తప్పటడుగులు వేయకుండా జాగ్రత్తగా ఉన్నట్లయితే తమ జీవితాన్ని గెలుపు బాటలో పయనింప చేసిన వారు అవుతారన్నారు.. అనంతరం మై విలేజ్ షో ఫేం అంజి మామ మాట్లాడుతూ, విద్యార్థులు గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కావద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, కచ్చితంగా హెల్మెట్ ను ధరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు ఫ్రెషర్ విద్యా ర్థులకు వెల్కం చెబుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీవాణి, అత్తినేని శ్రీనివాస్, నరేష్ రచన, శ్రీకాంత్, నవాబ్, సంధ్య, శ్రీధర్, యముల శ్రీనివాస్, పూర్ణిమ, కాశవేణి శ్రీనివాస్, లావణ్య, లైబ్రేరియన్ ఆవారి సంపత్ కుమార్, సత్యనారాయణ, కొమురయ్య, రాజేష్ , లాయక్ అలీ పాల్గొన్నారు..

# ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన తాటిపల్లి గురుకుల విద్యార్థులు

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ, ఖో ఖో అండర్ 17 ,14 పోటీలకు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, అండర్ 17 లో కబడ్డీ పోటీలలో మనీషా, ఖోఖోలో రేవంత్ ,సంజన, వాలీబాల్ లో దర్శిని ,అక్షయ, అక్షి త, కబడ్డీ అండర్14 లో యశస్విని ,హారిక అండర్ 14 లో సంజన ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు,

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది

**బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**



**చొప్పదండి ప్రభాతవార్త,** బిసి రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ పార్టీ మోసం తేటతెల్లమైందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ మేరకు భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్టుగా వివరించడం వల్లే హైకోర్టు స్టే ఇచ్చిందని ఈ తీర్పునకు కాంగ్రెస్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎంపిటిసి తోట కోటేష్ , మాజీ ఉపసర్పంచ్ భైరవని కిట్టు గౌడ్ ,తాటికొండ కుమార్ ఏముండ్ల రవి ,ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు పలుగ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలంలోని మల్యాల ,తక్కలపల్లి విద్యుత్ ఉప కేంద్రాలలో పలు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున ఈనెల 11 శనివారం మధ్యాహ్నం 2: 30 నుండి సాయంత్రం 4 గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ దూస దయానంద్ తెలిపారు, దీనివలన మల్యాల విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి, మల్యాల క్రాస్ రోడ్డు గ్రామాలకు తోపాటు తక్కలపల్లి ఉపకేంద్రం పరిధిలో తక్కలపల్లి, మేడం పల్లి,మానాల గ్రామాల వినియోగదారులకు, వ్యవసాయ బావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, అంతరాయానికి వినియోధాలు సహకరించాలని ఏ ఈ దయానంద్ కోరారు

# నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కమిటి ఎన్నిక



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పాలకమండలిలో అధ్యక్షుడిగా మొగిలిచర్ల మొగిలి, ఉపాధ్యక్షుడిగా మొగిలిచర్ల రాజు, కార్యదర్శిగా మొగిలిచర్ల శ్రీనివాస్, కోశాధికారిగా మొగిలిచర్ల శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా మొగిలిచర్ల మధు, సహాయ కోశాధికారిగా ముత్యాల సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా డైరెక్టర్లుగా మొగిలిచర్ల రాజేందర్, మొగిలిచర్ల కన్నయ్య, మొగిలిచర్ల అశోక్, మొగిలిచర్ల కుమారస్వామి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొగిలిచర్ల మొగిలి మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు. నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం అభివృద్ధికి పాటుపడతామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# వీణవంక మండలాన్ని సందర్శించిన ఎంపి ఈటల

**వీణవంక, ప్రభాత వార్త:**



మల్కాజ్‌గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం వీణవంక మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కోర్కల్ గ్రామంలోని ఎల్లమ్మ, పెద్దమ్మ తల్లుల ఆలయాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మండలంలోని ఎలబాక, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట బిజెపి నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతం రెడ్డి, మండల బిజెపి నేతలు పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, మారముల్ల కొమురయ్య, మోటం వెంకటేశులు, బొడిగెపెల్లి విష్ణు, గడ్డం కుమార్, విండో డైరెక్టర్ తిరుమల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగాపూర్ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రణవ్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:** హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరిశీలించారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం అవుతున్న హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యరంగ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, మరిన్ని నిధులు కేటాయించి హుజూరాబాద్ లోని హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్‌కు రూ.1,11,111 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకర్ రావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆలయ డిఈఓ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్‌కు ఈ విరాళం చెక్‌ను ఇచ్చారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

## వ్యాపారంగా మారిన రాజన్న లడ్డూ తయారీ

– విహెచ్‌పి జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డూ తయారీ పూర్తిగా వ్యాపారంగా మార్చే శారని విహెచ్‌పి జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావు ఒక ప్రకటనలో ఆరో పించారు. రాజన్న లడ్డూ తయారీలో శుచి, శుభ్రత పాటించడం లేదన్నారు. లడ్డూ తయారీ ఓ మొక్కు బడి తంతుగా భావి స్తుండటం వల్ల రుచిలో రారాజుల ఓ వెలుగు వెలిగిన రాజన్న గుడి లడ్డూ ఒక్క బరువు తప్ప అన్ని కోల్పోయి వెలవెల బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు స్వీట్ లడ్డూకు... రాజన్న గుడి లడ్డూకు పెద్దగా తేడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా ఆలయ అధికారులు ప్రసాదాల తయారీ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, ప్రసాదాల నాణ్యతపై భక్తులతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– మండల విద్యాధికారి వినయ్ కుమార్

చందుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త:



ఆధార్ కేంద్రాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు, చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాధికారి వినయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాధికారి వినయ్ కుమార్ సనుగుల పరిసర గ్రామాల పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని అద్వినియోగం చేసుకోవాలన్నారు, ఇప్పటివరకు ఆధార్ సెంటర్ లో వంద పైన కార్డులు అప్డేట్ అయ్యాయని ఇంకా ఎవరైనా పిల్లలు తమ ఆధార్ ని నమోదు చేసుకోకపోయినా, నవీకరణ చేసుకోకపోయినా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, సి.ఆర్.పి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

చందుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలను మండల విద్యాధికారి ఎం, వినయ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.ఆరవ తరగతి గణితం బోధిస్తున్న తరగతిని పరిశీలించారు. తరగతి సామర్థ్యాలు బోధిస్తున్న టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగం గురించి తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయుడు అంబటి శంకర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు అనుసరిస్తున్న మెనూను పరిశీలించి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

-ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట:



రోడ్డు ప్రమాదాలు సైబర్ సెక్యూరిటీ పై మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న పలు కేసుల గురించి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రాణాలికే ముప్పు అని హెచ్చరించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి తెలిపారు. ఈ మధ్య బ్యాంకు అధికారులమని ఆరోగ్య శ్రీ అధికారుమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్న తీరు వివరించారు. పర్సనల్ బ్యాంకు కాత వివరాలు ఓటిపి తదితరవివరాలు ఎవరితోనుపంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికిగురయినట్లయితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలనీ, వీలైనంత తొందరగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. అలాగే డయల్ 100 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ గురించి వివరించారు. ప్రజల విపత్కర సమయంలో డయల్ 100వినియోగించుకోవాలని, పోలీస్ వ్యవస్థ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామం లో ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటె నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన

ప్రభాతవార్త కొనరావుపేట:




ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మానసిక ఆరోగ్యం గురించి, పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలాఅధిగమించడం,ఎక్కువగాఆలోచించడం ,నిద్రపోకపోవడం, ఇతర మానసిక సమస్యల గురించి విద్యార్థులకు మానసిక వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్య పై ఎక్కువ శ్రద్ధ వహించాలని మానసిక సమస్యలపై పట్టించుకోవద్దని మృద నిశ్చయంతో ఉంటేనే అవరోధించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో డా,, వేణుమాధవ్ మండల వైద్యాధికారి, ప్రిన్సిపల్ ఏ ఎన్ ఎం సరిత పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ప్రభాతవార్త కొనరావుపేట:



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సామజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు శుక్రవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కే ఎం సి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అందులో విజేతలు సుప్రీం స్పార్టన్ ఆరెంజ్ వారియర్స్ జట్టులు విజేతలుగా నిలిచాయి వారికి ముఖ్య అతిథులు అవార్డ్స్ (కప్)లు బహుమతులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గెలుపు ఓటములు సహజమని యువకులు క్రీడల్లో రాణించి రాష్ట్ర దేశస్థాయిలో ఆడాలని దీంతో మన ప్రాంతానికి తల్లిదండ్రులకుగౌరవం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ మాజీ సర్పంచ్ లు కేంద గంగాధర్. మంథని సంతోష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ నాయకులు మెరుగు లక్ష్మణ్. సురేష్ సీనియర్ జూనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పల్లకి సేవ

వేములవాడ, ప్రభాతవార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుంచి అర్చక పరివారంతో శనివారం ఉదయం 8.30గంటలకు పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుందని ఈఓ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పల్లకి సేవలో ఉత్సవమూర్తులను శ్రీ బీమేశ్వరాలయానికి తీసుకొని వచ్చి ఆలయంలోని మండపంలో శ్రీ స్వామివారులను వేంచేపు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఫోన్ పేలో వచ్చిన డబ్బులను ఎస్ఐకి అప్పగించిన మాజీ ఎంపీపీ

చందుర్తి అక్టోబరు 10: ప్రభాతవార్త :

చందుర్తి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు చిలుక పెంటయ్య నిజాయితీని చాటుకున్నారు. గత సెప్టెంబర్ 14వ తేదీన కూరగాయల నాగరాజు హైదరాబాద్ పేరిట ఫోన్ పే ద్వారా రూ. 49850 జమయ్యాయి. ఆ డబ్బులు నగదును తీసుకెళ్లి చందుర్తి ఎస్ఐ రమేష్ కు శుక్రవారంపెంటయ్య అప్పగించారు.



ఆయన వెంట మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ఉన్నారు. ఈ సందర్భంగా పెంటయ్యను పలువురు అభినందించారు.

# మంథని వార్త

## పోస్టల్ ఉద్యోగులను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త:

జాతీయ తపాలా దినోత్సవం పురస్కరించుకొని పోచారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటాద్రి టౌన్ షిప్ పోస్ట్ ఆఫీస్‌లో పని చేస్తున్న బిపిఎం నంద కిషోర్, పోస్ట్ మెన్‌లు జితేందర్, సౌజన్యలను సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని ముందుకు కొనసాగుతుందని, లక్షలాది మంది ఉద్యోగాలు కల్పిస్తూ ప్రజలకు ఉత్తరాలు చేరవేయడం కాకుండా, పొదుపు, భీమా సౌకర్యాలు కల్పిస్తుందని, పాస్ పోర్ట్, ఆధార్ కార్డ్ సేవలు, లైఫ్ సర్టిఫికేట్, స్పీడ్ పోస్ట్, లాజిస్టిక్ సేవలు అందిస్తుందన్నారు. ప్రైవేట్ కొరియర్ సర్వీసుల కంటే తక్కువ ధరకు పార్సిల్స్, అందించడంలో తపాలా ఉద్యోగుల సేవల అనిర్వచనీయమని, తపాలా ఉద్యోగులను గౌరవించడం, వారికి సముచిత స్థానం కల్పించడం ప్రజల బాధ్యత గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఎం.రాజనర్సు, సర్జిత్ సింగ్, బంగారి మల్లయ్య, సత్యనారాయణ, ప్రతాప్ సింగ్, రామిరెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల ప్రాణాలను లెక్క చేయని సింగరేణి యాజమాన్యం

ఏఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యం కార్మికుల ప్రాణాలను లెక్క చేయని చెలగాటమాడుతుందని ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 సిహెచ్‌పిలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి వారు శుక్రవారం సందర్శించారు. ఫ్లో ఫీడర్‌లో ఉన్న బురద డస్ట్ పొగతో కార్మికులకు శ్వాస కూడా తీసుకునే అవకాశం లేదని, మోకాళ్ళ లోతు బురదలో యాజమాన్యం బయపెట్టి పని చేయిస్తుందని, కనీసం ప్రమాదం జరిగితే తప్పించుకునే అవకాశమే లేదని, ఇప్పటికే ఈ పని ప్రదేశంలో చాలా ప్రమాదాలు జరిగాయన్నారు. పైగా ఫైర్ కోల్ వల్ల బంకర్స్ డ్యామేజ్ అయి కోల్ నేరుగా బెల్ట్ మీద పడి పక్కన ఉన్న కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లి రమేష్, రాజశేఖర్, గాజుల శ్రీనివాస్, తోట తిరుపతి, అంజయ్య, బుర్ర రమేష్, శంకర్, పిట్టల రమేష్ తదితరులున్నారు.



## మంత్రి శ్రీధర్ బాబుతోనే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యం

జిల్లా ఆర్టిఏ సభ్యులు మంథని సురేష్

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమని జిల్లా ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. నాయి బ్రాహ్మణ శాశ్వత భవన నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రూ. 20 లక్షల మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాయమల్లు, మంథని సీనియర్ నాయకులు మంథని వేణుగోపాల్, విష్ణుభక్తుల రఘు, మంథని రమేష్, విష్ణు భక్తుల భాను, మంథని సాగర్, మంథని ప్రదీప్, విష్ణు భక్తుల శరత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకుష్, అజీమ్ ఖాన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయి ధాన్యం సేకరణకు సహకార సంఘాలు సన్నద్ధం గా ఉండాలి

– అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో రికార్డు స్థాయి ధాన్యం రానున్న నేపధ్యములో జిల్లాలోని సహకార సంఘాలు తదనుగుణంగా ధాన్యం సేకరణకు సిద్ధముగా ఉండాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత సూచించారు శుక్రవారం నాడు కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా సహకార శాఖ, ఆధ్వర్యంలో ఖరీఫ్2025 ధాన్య సేకరణ పై సహకార సంఘాల సిబ్బందికి అవగాహన శిక్షణ కార్యక్రమానికి బి.ఎస్ లత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ 2025లో జిల్లాలో రికార్డు స్థాయి ధాన్యం రానుందని తెలిపారు ధాన్యం కొనుగోలులో జిల్లాలో అగ్రగన్యంగా నున్న సహకార సంఘాలు ధాన్యం కొనుగోలుకు తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు సన్నా, దొడ్డు రకాల ధాన్యం సేకరణకు వేరు వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ధాన్యం సేకరణలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆదేశాలను పాటించాలన్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహకార అధికారి, సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో సహకార సంఘాలు, పౌరసరఫరాల శాఖ నిబంధనలను పాటిస్తూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించాలన్నారు అనంతరం జిల్లా పౌరసరఫరాల అధికారి, జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అలాట్మెంట్ చేసిన రైస్ మిల్లుకే ధాన్యం పంపించాలని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యసేకరణ చేపట్టాలన్నారు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో ఐదు లక్షల టన్నులకు పైగా ధాన్యం సేకరణకు రానున్నట్లు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేందర్ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార శాఖ క్షేత్ర సిబ్బంది, సివిల్ సప్లైయిస్ డి.టి. లు జిల్లాలోని సహకార సంఘాల కార్యదర్శులు, పి.పి.సి. ల ఇన్చార్జ్ లు పాల్గొన్నారు.

## ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు తోడ్పడాలి

ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు యూనియన్ లో సభ్యత్వం కల్పిస్తాం

టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల జగిత్యాల పట్టణ ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పిస్తామన్నారు. నవంబర్ 10 లోపు జిల్లాలో సభ్యత్వం పొందిన జర్నలిస్టులందరికీ ఐడి కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఐజేయు అనుబంధ ప్రెస్‌క్లబ్ ల ఏర్పాటుకు ప్రతి సభ్యుడు తోడ్పడాలని సూచించారు. ధర్మపురి, కోరుట్ల పట్టణాల్లోని ప్రెస్ క్లబ్ ల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్ళామని, వారి ఆదేశాల మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఉప కమిటీలను త్వరలోనే ఎన్నుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లోక రమణా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ కమిటీ తీర్మాణించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంథనిలో త్వరలో డే కేర్ సెంటర్ ఏర్పాటు

- సిడిపిఓ పుష్పలత

మంథని ప్రభాతవార్త:

డివిజన్ కేంద్రమైన మంథని లో త్వరలో డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంథని సిడిపిఓ పుష్పలత తెలిపారు. రాష్ట్రంలో నే ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసే ఈ డే కేర్ సెంటర్ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథనిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ డే కేర్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలం భవనం కోసం పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ డే కేర్ సెంటర్లో వృద్ధులు, అనాధలు ఉంటారని వారికి అన్ని విధాల భోజన , వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ముత్తారం అదనపు సహాయ ఇంజనీర్ (ఆపరేషన్స్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి ముత్తారం, ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి, రంగయ్యపల్లి, సీతంపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, మధ్యాహ్నం 3 నుంచి 4:30గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విద్యుత్ అంతరాయం

మంథని రూరల్ ప్రభాతవార్త:

విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర మరమతుల్లో భాగంగా శనివారం విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు మంథని విద్యుత్ శాఖ అధికారి రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ నిలిపివేయబడునని, వినియోగదారులు సహకరించాలని ఆయనకు కోరారు

# సూచిక బోర్డు తొలగించని ఆర్ అండ్ బి అధికారులు




గొల్లపల్లి, ప్రభాతవార్త :


సూచిక బోర్డులో తప్పులు..
వాహనదారుల తిప్పలు
గొల్లపల్లి, ప్రభాతవార్త :

సూచిక బోర్డులో తప్పులు వాహనదారుల తిప్పలు పేరుతో వార్త పత్రికలో మే నెలలో కథనం ప్రచురించిన స్పందించని ఆర్ అండ్ బి అధికారులు. దూర ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా ప్రయాణం చేసేవారి సౌకర్యం కోసం గ్రామ పొలిమేరల్లో ఆర్ అండ్ బి అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. కానీ గొల్లపల్లి మండల కేంద్రంలోని జగిత్యాల ధర్మారం రహదారి పక్కన ఎస్సీ కాలనీ వద్ద వెనుగుమట్ల రోడ్డు దగ్గరలో సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. అందులో తప్పులు ఉన్నాయని దానివల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని గత మే నెలలో కథనం ప్రచురించిన ఇప్పటి వరకు స్పందించ చకపోవడంతో వాహనదారులు ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిని బట్టి వారు విధులు ఎంత మేరకు నిర్వహిస్తున్నారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి సూచిక బోర్డును తొలగించి సరైన బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ధర్మపురి వార్త

## పొనుగోటి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ఎండపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) జన్మదిన వేడుకలు ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అభిమానుల కోలాహలం మధ్య సంబరాలు అంబరాన్ని తాకాయి,ఈనెల 13న ఆయన పుట్టినరోజు అయిన ప్పటికీ ,పలు కార్యక్రమాల్లో భాగంగా ఉమ్మడి వెల్గటూర్ మండలానికి విచ్చేసిన పొనుగోటి శ్రీనివాసరావు కు ముందస్తుగా రాజారాంపల్లి లో, మహిళలు అభిమానుల మధ్య, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారువారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ కేకు పంచి పెట్టారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

గొల్లపల్లి, ప్రభాతవార్త :



వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమకు తెలుపాలని విద్యుత్ శాఖ గొల్లపల్లి ఏఇ కొక్కుల రాకేష్ కుమార్ రైతులకు సూచించారు. గొల్లపల్లి,చిల్వాకోడూర్ సెక్షన్ పరిధిలోని అగ్గిమల్ల,వెనుగుమట్ల గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ ఏఈ రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ మోటార్ల వద్ద ఇనుప స్టార్టర్ బాక్సులకు బదులుగా ఫైబర్ స్టార్టర్ బాక్సులు ఉపయోగించాలని ఐఎస్ఐ మార్కు కలిగిన ప్రామాణిక సర్వీసు వైర్లు మాత్రమే ఉపయోగించాలన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం ద్వారా విద్యుత్ సామర్థం పెరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు తమ సిబ్బందికి తెలపాలని సొంతంగా మరమ్మత్తులు చేయొద్దని. ప్రతి రైతు అధికారికంగా కనెక్షన్ తీసుకొని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు ప్రవీణ్ , మహేష్, ఎస్ ఎల్ ఐ రమణ ,వివిధ గ్రామాల రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎస్ఆర్

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని రాజారాం పల్లి గ్రామానిక్ చెందిన మెరుగు జంపయ్య



ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. విష యం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వారి వెంట ,మాజీ సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో నేడు చాగంటి ప్రవచనం

పూర్తైన అన్ని ఏర్పాట్లు

ధర్మపురి.ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు చే రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం శనివారం సాయంత్రం ప్రారంభిస్తారు. స్థానిక బ్రాహ్మణ సంఘం భవనం పక్కన గల శ్రీ మఠం స్థలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శని, ఆదివారాలు సాయంత్రం 6 గం. నుండి 8 గం. వరకు నిర్వహించే ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు అవుతారని భావిస్తూ, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

బుగ్గారం -ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం సిరికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బేర కొమురయ్య భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి అదే గ్రామానికి చెందిన వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి రెడ్డి ని కూడ పరామర్శించారు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారితో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం విప్లవాత్మకం

డి.సి.ఓ మనోజ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజా పాలనలో సమాచార హక్కు చట్టం విప్లవాత్మకమైనదని జిల్లా సహకార అధికారి, సి.హెచ్. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున జిల్లా సహకార అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో విప్లవాత్మక మార్పులు పాలనలో పారదర్శకత ఏర్పడిందన్నారు సమాచార హక్కు చట్టం కింద వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. డి.సి.ఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.డి అసద్, సమాచార హక్కు చట్టం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, కార్యాలయ సిబ్బంది బి. సుజాత, సాయికుమార్ గౌడ్, ఏ. మల్లేశం, నాగసంకీర్త్, చైతన్య, స్వప్న, సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామాని కి చెందిన తాత ఐలమ్మ కంటిచూపు సరిగలేక తన అవస్థను నేత్ర వైద్య సహాయకులు లగిశెట్టి వంశీకి తెలపగా వారు వెంటనే తాత ఐలమ్మకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్‌లో గురువారం విజయ వంతం మయ్యాయని నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ తెలిపారు ఉచితంగా అన్ని వసతులు కల్పించా మన్నారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ కు తాత ఐలమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:





సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా స్థానిక రామ లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో గల గణపతి ఆలయంలో శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు గణపతి ఉపనిషత్ లతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయం తో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి,శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకష్టహర చతుర్ధి అభిషేకములు అర్చనలు

మేళ్ళచెర్వు అక్టోబర్ 10 ప్రభాత వార్త

స్థానిక శ్రీ అరకల గణపతి ఆలయంలో శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత,శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి సువర్ణకాలనీలో వేంచేసియున్న గణపతి ఆలయంలో ప్రినగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి ఆలయంలో శుక్రవారం సంకష్ట హర చతుర్థిఅభిషేకములు, అర్చనలు, గణపతి హోమములు వైభవంగా జరిగాయి. శ్రీ దుర్గాదేవి ఆలయంలో,శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ,వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవార అభిషేకములు సామూహిక కుంకుమార్చనలు, మంగళహారతులు దైవనామ స్మరణ భజనలు ఘనంగా జరిగాయి.

# అభివృద్ధిలో ఐకాన్‌గా పెద్దపల్లిని తీర్చిదిద్దుతా

◆ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

◆అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అభివృద్ధిలో ఐకాన్‌గా పెద్దపల్లిని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి చీకురాయి చౌరస్తా నుండి చీకురాయి మొదటి రైల్వే గేటు వరకు జరుగుతున్న డబల్ రోడ్డు పనులను ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణ పనులు దాదాపు 3.5 కోట్ల రూపాయలతో మొదలు పెట్టడం జరిగిందని, మరోవైపు డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని, మొత్తం 4 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణానికి ముఖద్వారంగా ఈ రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ నుండి వచ్చేందుకు వీలుగా మూలసాల, భోజన్నపేట నుండి పెద్దపల్లి వచ్చే వారికి సులువుగా ఉంటుందని, ఈ డబల్ రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలో 40 కోట్ల పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు లు పాల్గొన్నారు.

# అయ్యో రామా..!

దావతులు ఏమో అయిపోయే.. ఎన్నికలు ఆగిపోయే..!


దావతుల చేసి దగాపడ్డ అభ్యర్థులు...!ఇప్పటికే లక్షలు ఖర్చు ..!

మళ్లీ రిజర్వేషన్ వస్తదో రాదో..?

దావతులకు పెట్టిన డబ్బులు అన్ని నీలపాలేనా ....?

పోటీలో నిలబడాలంటే వచ్చే రెండు నెలలు కూడా దావతులు ఇవ్వాల్సిందేనా...?

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రాజకీయ నాయకుల పరస్పర చర్చలు ఇంతవరకు చేసుకున్న ఎన్నికల ఖర్చు గురించి దినమంతా చర్చల్లో మునిగితేలుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చాయని ఇక పోటీ చేస్తే గెలుపు తమదేనని భావించి జనాల మధ్యన ఉంటూ గత ఎన్నికల రిజర్వేషన్ ప్రకటించగానే యువతకు కుల సంఘాలకు పోటీలో ఉండాలనుకునే నాయకులు దావతులతో హడావిడి చేశారు. తీరా నామినేషన్ వేసే సమయానికి హై కోర్ట్ స్టే ఇవ్వడంతో ఒక్కసారిగా పోటీదారులంతా షాకింగ్ లోకి వెళ్లిపోయారు. తమ ఆశలన్నీ తలకిందులు అయ్యాయని గెలుపుపై నమ్మకంతో ఉన్న నాయకులు పల్లెల్లో యువతను కుల సంఘాలను దావతులతో తమ దారికి తెచ్చుకున్నమన్న సంతోషం ఒక్కసారిగా పేక మేడల కూలిపోయింది. దావతులు ఏమో అయిపోయే.. ఎన్నికలు ఆగిపోయే..!ఎన్నికల్లో పోటీ చేయాలని నాయకులు పోటీదారులు యువతను పిలిచి మరి దావతులు చేశారు. ఇప్పుడేమో దావతులన్నీ అయిపోయాయి తీర సమయానికి ఎన్నికలు ఆగిపోయే అని వాపోతున్నారు.మళ్లీ రిజర్వేషన్ వస్తదో రాదో..?ఇప్పటికే లక్షలు ఖర్చు ..!ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కోసం పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఇప్పటికే గ్రామాలలో యువతను కుల సంఘాలను తమ వైపు తిప్పుకోవడానికి అన్ని రకాల హామీలతో దావతులతో కలిసిపోయారు. తీరా సమయానికి ఎన్నికలు రద్దు కావటంతో మా పరిస్థితి ఏమిటని మళ్లీ రిజర్వేషన్లు ఇవే వస్తాయా రావు రాకుంటే ఇంతవరకు చేసిన ఖర్చు అంతా నీళ్లపాలేనా అని ఎవరికి వారు చర్చించుకోవడం కనిపిస్తుంది.దావతులకు పెట్టిన డబ్బులు అన్ని నీలపాలేనా ....?పోటీలో నిలబడాలంటే వచ్చే రెండు నెలలు కూడా దావతులు ఇవ్వాల్సిందేనా...? ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్ లో పోటీ చేద్దామని రిజర్వేషన్ కలిసి వచ్చిందని సంతోషపడి మండలంలోని అన్ని గ్రామాలలో యువతను పెద్దలను కుల సంఘాల నాయకులను మచ్చిక చేసుకోవడానికి దావతులు చేశారు. ఎలక్షన్లు వాయిదా పడటంతో ఇప్పటివరకు దావతుల కోసం పెట్టిన డబ్బులు అన్ని నీళ్ల పాలెన ఇప్పుడు ఏం చేయాలి మళ్లీ ఎలక్షన్ ఎప్పుడు ఈ రిజర్వేషన్ వస్తుందో రాదు వేలకు వేలు అప్పు తెచ్చి దావతులకు ఖర్చు పెట్టినవారు పరిస్థితి ఏంటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకపోతే కోర్టు తీర్పు వచ్చేవరకు ఎదురుచూస్తూ ఇదే రిజర్వేషన్లతో పోటీలో నిలబడాలంటే వచ్చే రెండు నెలలు కూడా దావతులు ఇవ్వాల్సి ఒదేనా...? ఇక మా పరిస్థితి ఏంటి అని నాయకులు ఒకరికొకరు చర్చించు కోవడం గమనార్హం. ఏది ఏమైనా మళ్లీ ఆరు వారాల వరకు కోర్టు తీర్పు వచ్చేవరకు ఎదురు చూడాల్సిందే. కోర్టు తీర్పు తర్వాత రిజర్వేషన్లకు అను కూలంగా వస్తే ఇప్పుడు విడుదల చేసిన రిజర్వేషన్లు ఎటువంటి మార్పు ఉండదు కానీ తీర్పు అనుకూలంగా రాకపోతే ఇప్పటివరకు పోటీ చేద్దామని ఉత్సాహంతో దావతులు చేస్తూ ఎదురుచూసిన నాయకుల పరిస్థితి ఏంటని ముందు చూస్తే నుయ్యి వెనుక చూస్తే గొయ్యి అనే పరిస్థితి ఇలా తయారైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే రిజర్వేషన్ నాయకులు ఇంకా రెండు నెలల వరకు పోటీలో ఉండాలంటే ప్రజలతో ఇంతవరకు దావతులతో ఎలా కలిసిపోయారో అలానే నిత్యం దావతులతో ఉండాల్సిందేనా దావతులకు అలవాటు పడిన వారు దావతులు ఇవ్వని నాయకులను పట్టించుకుంటారా అసలే క్షణక్షణానికి నిర్ణయాలు మారుతుంటాయి ఇంతవరకు దావతులన్నీ చేసి ఇప్పుడు దావతులు ఆపేస్తే జనాలు కచ్చితంగా ఆ నాయకులను మరిచిపోతారని ఇకపై రాబోయే రోజులు ఎన్నికలలో పోటీ చేయాలనుకునే నాయకులకు ఒక పెద్ద పరీక్ష లాగా ఉండబోతున్నాయని ఏది ఏమైనా కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఎవరి పరిస్థితి ఏంటి అనేది అర్థం అవుతుంది అని ప్రజలలో జరుగుతున్న చర్చల ద్వారా అర్థమవుతుంది.

# అధ్వానంగా బండపల్లి - కిష్టంపేట రహదారి

◆కాలినడకకు కూడా కష్టంగా మారిన వైనం

◆పట్టించుకోని అధికారులు

చందుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి కృష్ణపేట రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారి ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా వీలు లేకుండా మారింది. ఈ రహదారిలో కాలినడక కూడా కష్టమే... ప్రతి వర్షాకాలం ఈ రహదారి పరిస్థితి ఈ విధంగానే మారింది. బండపల్లి నుండి కిష్టంపేట వరకు మూడు కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రహదారి కి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టాలని పలుమార్లు పాలకులకు, అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది, ప్రతి సంవత్సరం రెండు గ్రామాల ప్రజలు రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది. రహదారి గుంతల మయంగా, బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా స్పందించిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రహదారి పై మట్టితో గుంతలు పూడ్చడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు బురదమయంగా మారడంతో కాలినడక ద్వారా కూడా వెళ్లడం కష్టంగా మారింది. ప్రస్తుతం ఈ రహదారి దున్నిన పొలాన్ని మరిపిస్తుంది. కోనరావుపేట మండలం నుండి చందుర్తి, రుద్రంగి, కథలాపూర్ తో ఇతర మండలాలకు, గ్రామాలకు ప్రతిరోజు చాలామంది ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. ఈ రహదారి ద్వారా ఇతర గ్రామాలకు వెళ్లడానికి దూర భారం తగ్గనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# రాజన్న లడ్డూ ఘటనపై మంత్రి ఆరా

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. ఘటనకు సంబంధించి సమగ్ర వివరాలను సమర్పించాలని ఆలయ అధికారులను ఆదేశించారు. దీంతో ఆలయ ఈవో రమాదేవి లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్లు మంత్రికి తెలిపారు. ఎక్కడా ఎలాంటి లోపం జరగలేదని, అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లడ్డూ విషయంలో ఎటువంటి తప్పిదాలు జరగొద్దని, జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేష్ సూచనలు చేశారు. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# టిక్కెట్లు ఇచ్చేది వ్యక్తులు కాదు... బిజెపి రాష్ట్ర నాయకత్వమే

– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రేపు రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీకైనా అందులో భారతీయ జనతా పార్టీలకైనా టిక్కెట్లు(బీ ఫామ్‌లు) ఇచ్చేది రాష్ట్ర నాయకత్వమేనని, కరీంనగర్ పాత జిల్లా పరిధిలో టిక్కెట్లు ఇచ్చేది కూడా భారతీయ జనతా పార్టీ నాయకత్వమేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం సాయంత్రం పొద్దుపోయాక ఒక ప్రకటనలో ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా పార్టీల నిర్ణయం మేరకే గెలుపు గుర్రాలకు బీ ఫాం అందజేస్తుందని కృష్ణారెడ్డి తన ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో బిజెపి పార్టీకి వర్గాలకు, వర్ణాలకు బీం ఫాంలు ఇచ్చే సాంప్రదాయం బిజెపిలో లేదని అన్నారు. ప్రజల కోసం, పార్టీ కోసం పార్టీని ఇంతకాలం పట్టుకోని పనిచేసే గ్రామాలలో పనిచేస్తున్న బిజెపి క్యాడర్ కు ప్రజలు కితాబు మేరకే బిజెపి పార్టీ వారిని గుర్తిస్తుందని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కానీ, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గానీ బిజెపి పార్టీ అధిష్టానం నిర్ణయయే శిరోధార్యమని అన్నారు. భారతీయ జనతా పార్టీలో టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలి...?? అనేది హైకమాండ్, ప్రజా గ్రామాలలో ప్రజా అభిప్రాయం నిర్ణయం మేరకు తీసుకుంటుందని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రాత్రి 9.30 గంటలకు పంపిన ప్రభాత వార్తతో వివరించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కొరకు ఏ కార్యకర్తకు టికెట్టు ఇవ్వాలన్న రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం బీం ఫాం ఇస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ హుజురాబాద్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన సందర్భంగా పరోక్షంగా వివరణ ఇచ్చారు. దీనికి జిల్లా నాయకత్వం బీ ఫాం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఫలానా వ్యక్తి నిర్ణయం చేస్తేనే..., ఫలానా గ్రూపు చెబుతేనే...., టికెట్లు ఇచ్చే సాంప్రదాయం బిజెపి పార్టీలో ఉండదని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తన ప్రకటనలో కుండ బద్దలు కొట్టి... ఈ మేరకు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ కోసం, వారి క్షేత్ర పరిధిలో ప్రజలను నమ్ముకున్న సిద్ధాంతాల కోసం ఏండ్ల తరబడి పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకుల కోసం వారు ప్రజలకు చేసిన తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా నేత కృష్ణారెడ్డి తన ప్రకటనలో వెలిబుచ్చారు. బిజెపి రాష్ట్ర పార్టీ అన్ని విధాలా అవకాశం కల్పిస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు జిల్లా నాయకత్వం టికెట్లను అర్హులైన బిజెపి కార్యకర్తలకు ప్రకటిస్తుందని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఏ ఒక్క వ్యక్తి తమ ప్రమేయం, ప్రభావంతోను బిజెపి టికెట్లు రావని ఆయన స్పష్టం చేశారు. గ్రూపులు కట్టే వారికి, వర్గాలు, వర్ణాలతో ప్రమేయం చేసే వారికి ఎన్నటికి టికెట్లు రావని కృష్ణారెడ్డి తన ప్రకటనలో స్పష్టం చేశారు. బిజెపి సిద్ధాంతాలే కాషాయ జెండాకు రక్షణ కవచం అని, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా తెలిసి, తెలియకుండా కొంత మంది వ్యక్తులు చేసే వ్యాఖలను పట్టించుకునే పని లేదని(ఈటల రాజేందర్ ప్రెస్‌మీట్ ను ఉద్దేశిస్తూ) ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరు ఏదో చెబుతే హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీలో మోసపోయే సైనికులు ఎవరు లేరని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా పార్టీ కట్టుబడి పనిచేస్తుందని కృష్ణారెడ్డి తన ప్రకటనలో స్పష్టం చేశారు. బిజెపి పక్షాన అర్హులైన నాయకులు, కార్యకర్తలకు బీ ఫాంలు వస్తాయని, ఈ విషయంలో ఎవరు నమ్మి మోసపోవద్దని జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తన సుదీర్ఘ ప్రకటనలో తెలిపారు.